RNI TELTEL/2024/89620

నేటి

# శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 228, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 26 - నవంబర్ - 2025 , వెల రూ.5/-

### డిసెంబరు 6 నుంచి అమెరికాలో

## నారా లోకేశ్ పర్యటన... 8 వేల మందితో భారీ సభ!

- డిసెంబర్ మొదటి వారంలో మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన
- ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
- డల్లాస్‌లో ప్రవాసాంధ్రులతో భారీ సమావేశం
- వివిధ నగరాల్లో పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యే అవకాశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ మొదటి వారంలో ఆయన అమెరికాలో పర్యటించనున్నారు. మిగతా..2లో

## ఇక భారత్‌లోనే హామర్ స్మార్ట్ బాంబుల తయారీ.. ఫ్రాన్స్‌తో బీఈఎల్ కీలక ఒప్పందం

ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ జాయింట్ వెంచర్




- 70 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల స్మార్ట్ బాంబు
- 60 శాతం విడిభాగాలు దేశీయంగానే ఉత్పత్తి చేసేలా ప్రణాళిక

## పాకిస్థాన్ లో జాఫర్ ఎక్స్ ప్రెస్ పై మరోసారి దాడి

నెలన్నర వ్యవధిలో ఇది ఆరో దాడి




- క్వెట్టా నుంచి పెషావర్ వెళుతుండగా బోలన్ పాస్ వద్ద కాల్పులు
- తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు
- గతంలోనూ ఇదే రైలుపై బాంబు దాడులు, హైజాక్ ఘటనలు

## భారత్‌లో తాలిబన్ మంత్రి.. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ దాడులు.. పది మంది మృతి




- మళ్లీ భగ్గుమన్న ఆఫ్ఘన్-పాక్ సరిహద్దు
- మృతుల్లో 9 మంది చిన్నారులు
- ఇరు దేశాల మధ్య మరోసారి పెరిగిన ఉద్రిక్తతలు

# డిసెంబర్ 8, 9న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కోసం ముమ్మర ఏర్పాట్లు

- ★ వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు
- ★ రాష్ట్రానికి అత్యంత కీలకమైన దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ విడుదల చేయాలి




హైదరాబాద్: డిసెంబర్ 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కోసం ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరవుతున్న ఈ అంతర్జాతీయ సదస్సుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే మిగతా..2లో



### ముంచుకొస్తున్న మరో తుపాను... రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు

- దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం
- 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం
- పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రైతులకు అచ్చెన్న సూచన

## ఇంకెంతకాలం.. ఏదో ఒక నిర్ణయం తీసుకోండి

- అధిష్ఠానానికి సిద్ధూ సూచన
- కర్ణాటక లో కొంతకాలంగా సీఎం మార్పుపై ఊహాగానాలు
- ఈ నెల ముగింపునకు వచ్చినా ఆగడం లేదు
- ఎడతెగకుండా వస్తోన్న ఊహాగానాలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి స్పందన
- ఆ వార్తలకు శుభం కార్డు వేసేలా కాంగ్రెస్ అధిష్ఠానం ఒక నిర్ణయం తీసుకోవాలి




కర్ణాటక: కర్ణాటక లో కొంతకాలంగా సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. నవంబర్‌లో ఆ మార్పు ఉండొచ్చన్న వార్తలు.. ఈ నెల ముగింపునకు వచ్చినా ఆగడం లేదు. ఎడతెగకుండా వస్తోన్న ఊహాగానాలపై మిగతా..2లో

# దూసుకొస్తున్న 'సెన్యార్' తుపాను..

### ఏపీకి భారీ వర్ష సూచన

- బంగాళాఖాతంలో 48 గంటల్లో తుపానుగా మారనున్న అల్పపీడనం
- తుపానుగా మారితే 'సెన్యార్' అని నామకరణం
- ఆంధ్రప్రదేశ్ తీరంలో 29, 30 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- తమిళనాడు, కేరళ, అండమాన్ దీవులకు కూడా హెచ్చరికలు జారీ
- శ్రీలంక సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం




అమరావతి: బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొస్తోంది. మలేషియా, మలక్కా జలసంధి పరిసరాల్లో ఏర్పడిన అల్పపీడనం రానున్న 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో




### కాంగ్రెస్‌కు ఓటేసి నన్నెందుకు అడుగుతావ్? నెటిజన్‌కు కేటీఆర్ సమాధానం

- ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపుపై నెటిజన్ ఆవేదన
- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ కేటీఆర్‌కు విజ్ఞప్తి
- కాంగ్రెస్‌కు ఓటేశానని చెప్పడంతో కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు
- కాంగ్రెస్ పార్టీనే అడగాలి కదా అని వ్యాఖ్య

### ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు

- సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ పిండి మరతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించి పేలుడు పదార్థాలు తయారు చేసినట్లు గుర్తించింది
- 'మదర్సాలో ఒక గదిని కూడా నిర్మించలేని మూర్ఖులు బాంబులు తయారు చేసి ముస్లిం సమాజానికి చెడ్డ పేరు తెస్తున్నారు'
- దేశద్రోహ చర్యల కారణంగా 14 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనను ప్రస్తావించిన ఒవైసీ..
- 'మరణించిన వారిలో హిందువులు మాత్రమే కాదు, ముస్లింలు కూడా ఉన్నారు



హైదరాబాద్: ఢిల్లీ బాంబు పేలుడు కేసులో తాజా పరిణామాలపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో




### అంగరంగ వైభవంగా అయోధ్య ధ్వజారోహణం..

- కాషాయ పతాకాన్ని ఎగురవేసిన మోదీ
- ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో అద్భుత ఘట్టం
- ప్రధాని మోదీ గర్భగుడిలో బాలరాముడికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు..

### ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

- పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం
- సభ సజావుగా సాగేందుకు కేంద్రం కసరత్తు
- ఓటర్ల జాబితా సవరణ అంశంపై కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు



ఢిల్లీ: డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మిగతా..2లో

## భారత్‌లో తాలిబన్ మంత్రి..
# ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ దాడులు.. పది మంది మృతి

ఢిల్లీ: ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. నిన్న అర్ధరాత్రి ఆఫ్ఘన్‌లోని ఖోస్ట్ ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ డ్రోన్ దాడుల్లో నివాస గృహాలు ధ్వంసం కాగా, 9 మంది చిన్నారులు సహా మొత్తం 10 మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వం ధ్రువీకరించింది. పలు ఇతర ప్రావిన్స్‌లపైనా ఈ దాడుల ప్రభావం ఉందని పేర్కొంది. ఆఫ్ఘనిస్థాన్ వాణిజ్య మంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజీజ్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉండగా ఈ దాడులు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్థాన్‌లోని పెషావర్‌లో నిన్న జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం ఇస్తోందని పాక్ ప్రభుత్వం చాలా కాలంగా ఆరోపిస్తోంది. గతంలోనూ ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో పాకిస్థాన్ ఇలాంటి దాడులకే పాల్పడింది. అప్పుడు టీటీపీ చీఫ్ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు పాక్ ప్రకటించింది. కీలకమైన సందర్భాల్లో పాక్ ఇలా దాడులకు దిగడం ఇరు దేశాల మధ్య వైరాన్ని మరింత పెంచుతోంది. ఇటీవల ఖతార్, తుర్కియేల మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే, తాజా దాడులతో ఆ ఒప్పందం నీరుగారిపోయింది. ఈ ఘటనతో సరిహద్దుల్లో మళ్లీ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ప్రపంచ మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న 18 పంటలు ఈ ప్రాంతంలో పండుతున్నాయి

అమరావతి: రాయలసీమ, ప్రకాశం జిల్లాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్ ప్రణాళికను సిద్ధం చేసింది. పూర్వోదయ పథకం కింద లభించే నిధులను సద్వినియోగం చేసుకొని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన పంటల కేంద్రంగా (హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దేందుకు రూ.40 వేల కోట్ల వ్యయంతో కార్యాచరణను రూపొందించింది. ప్రపంచ మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న 18 రకాల పంటలు ఈ ప్రాంతంలో పండుతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రైతుల జీవన ప్రమాణాలు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో పూర్వోదయ పథకం కింద రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లో ఉద్యాన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ భారీ ప్రణాళికను అమలు చేయనుంది. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఈ ప్రాంతంలోని రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. దీని ద్వారా 92 క్లస్టర్లలోని సుమారు 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా సాగు నుంచి మార్కెటింగ్ వరకు వివిధ దశల్లో రైతులకు అండగా నిలిచేందుకు రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టనున్నామని, ఇందులో రూ.9,000 కోట్లను సబ్సిడీ రూపంలో అందించనున్నామని ముఖ్యమంత్రి వివరించారు. "రాయలసీమను హార్టికల్చర్ హబ్?గా తీర్చిదిద్దటమే మన లక్ష్యం. ఈ ప్రాంతంలో మొత్తం 65 రకాల ఉద్యాన పంటలు పండుతుండగా, ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న 18 రకాల పంటలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగును విస్తరించాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. పంటల నాణ్యతకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి ఆధునిక పద్ధతులు పాటించాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి వసతి కల్పించి, ఆర్గానిక్ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగాన్ని కూడా అగ్రస్థానానికి తీసుకెళ్లగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అరటి, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమాటా, మిరప వంటి పంటలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. సీమలో పండిన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే ఈ ప్రణాళికలో కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు. "రైతులకు అవసరమైన కోల్డ్ చైన్, లాజిస్టిక్స్, రవాణా సదుపాయాలు కల్పించాలి. దుబాయ్ వంటి అంతర్జాతీయ కేంద్రాలకు ఎయిర్ కార్గో ద్వారా మన ఉత్పత్తులను తరలించాలి. అక్కడి నుంచి ప్రపంచంలోని ఇతర దేశాలకు ఎగుమతి చేయడం సులభమవుతుంది. ఇది సాకారమైతే ఈ ప్రాంత రైతుల భవిష్యత్తు మారిపోతుంది" అని చంద్రబాబు అన్నారు. మారుమూల గ్రామాలను ప్రధాన రహదారులతో అనుసంధానించడం ద్వారా మార్కెటింగ్ మరింత సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టుల వల్ల రాయలసీమలో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. దీనివల్ల ఉద్యాన సాగు సులభతరమై, రైతుల ఆదాయం పెరగడమే కాకుండా భూముల విలువలు కూడా పెరిగాయని, ఇందుకు తన సొంత జిల్లా అనంతపురమే ఉదాహరణ అని వివరించారు. ఈ సమావేశంలో ఆర్థిక, వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్‌లపై విజిలెన్స్ విచారణ ఏమైంది?

హైదరాబాద్: తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మనేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనుగుల-గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు నిదర్శనమన్నారు. "భారత రాష్ట్ర సమితి పాలనతో కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లే. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైంది? ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెక్ డ్యామ్‌ల నిర్మాణాల్లో అక్రమాలు, కూలిపోవడంపై విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులు జప్తు చేసి ఆ సొమ్ముతోనే మళ్లీ డ్యామ్‌లు నిర్మించాలి" అని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

## ఇక భారత్‌లోనే హామర్ స్మార్ట్ బాంబుల తయారీ..
# ఫ్రాన్స్‌తో బీఈఎల్ కీలక ఒప్పందం

ఢిల్లీ: భారత రక్షణ రంగం ఆత్మనిర్భరత దిశగా మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే 'హామర్' స్మార్ట్ బాంబులను తయారు చేసేందుకు ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ , ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్ ఎలక్ట్రానిక్స్ - డిఫెన్స్ మధ్య అధికారిక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై బీఈఎల్ సీఎండీ మనోజ్ జైన్, సఫ్రాన్ ఈవీపీ అలెగ్జాండర్ జీగ్లర్ సంతకాలు చేశారు. ఈ రెండు సంస్థలు కలిసి 50:50 వాటాలతో ఒక జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేయనున్నాయి. గతంలో 2025 ఫిబ్రవరిలో జరిగిన ఏరో ఇండియా ప్రదర్శన సందర్భంగా కుదిరిన అవగాహన ఒప్పందం ఇప్పుడు కార్యరూపం దాల్చింది. హామర్ అనేది ఫ్రాన్స్‌కు చెందిన అత్యంత అధునాతన ఎయిర్-టు-గ్రౌండ్ స్మార్ట్ బాంబు. రఫేల్ యుద్ధ విమానాల నుంచి ప్రయోగిస్తే ఇది 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రు బంకర్లు, కమాండ్ సెంటర్లు, రాడార్లను కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. గగనతలంలో తన మార్గాన్ని మార్చుకోగల సామర్థ్యం, జామింగ్‌ను తట్టుకోగల శక్తి దీని సొంతం. ఈ ఒప్పందం వల్ల 'మేకిన్ ఇండియా' కార్యక్రమానికి పెద్దపీట వేసినట్లయింది. తొలుత కొన్ని విడిభాగాలను ఫ్రాన్స్ నుంచి దిగుమతి చేసుకున్నా, దశలవారీగా 60 శాతం ఎలక్ట్రానిక్, మెకానికల్ భాగాలను దేశీయంగానే తయారు చేస్తారు. తయారీ, పరీక్ష, నాణ్యత నియంత్రణ బాధ్యతలను బీఈఎల్ చూసుకోనుంది. దీనివల్ల భారత వాయుసేన, నౌకాదళం అవసరాలకు విదేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. అలాగే తేజస్ యుద్ధ విమానాల్లోనూ వీటిని అమర్చే అవకాశం ఉంటుంది. త్వరలోనే ఈ అత్యంత శక్తివంతమైన ఆయుధం భారత గడ్డపై తయారీ కానుంది.

## కాంగ్రెస్‌కు ఓటేసి నన్నెందుకు అడుగుతావ్?
# నెటిజన్‌కు కేటీఆర్ సమాధానం

హైదరాబాద్: తెలంగాణలో పెరిగిన ఆర్టీసీ బస్సు ఛార్జీలపై ఓ నెటిజన్ చేసిన పోస్టుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికరంగా స్పందించారు. "అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటు వేశాను, కానీ మీరు ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలి" అని కోరిన నెటిజన్‌కు.. "మీరు ఓటు వేసింది కాంగ్రెస్ పార్టీకి అయినప్పుడు, ఈ ప్రశ్నకు సమాధానం కూడా వాళ్లనే అడగాలి కదా?'' అంటూ కేటీఆర్ బదులిచ్చారు. పటాన్‌చెరు నుంచి డీఎల్ఎఫ్ వరకు నడిచే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు ఛార్జీని రూ. 30 నుంచి రూ. 45కు పెంచారని, ఇది తమ లాంటి రోజువారీ ప్రయాణికులకు భారంగా మారిందని ఓ నెటిజన్ ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వ తీరును నిలదీయాలని కేటీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరాడు. తాను అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌కు ఓటు వేశానని, కానీ ఇంత భారీగా ఛార్జీలు పెంచడం సరికాదని ఆ పోస్టులో పేర్కొన్నాడు. ఈ పోస్టుపై స్పందించిన కేటీఆర్, "మీరు చెప్పినట్టు నిజంగా కాంగ్రెస్‌కే ఓటేసి ఉంటే, ఈ ప్రశ్నకు సమాధానం కూడా కాంగ్రెస్ పార్టీనే అడగాలి కదా?" అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ, ప్రజా సమస్య కాబట్టి బస్సు ఛార్జీల పెంపుపై తాము తప్పకుండా గళం విప్పుతామని హామీ ఇచ్చారు. గత అక్టోబర్‌లో టీజీఎస్ఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచిన విషయం తెలిసిందే. కాగా, కేటీఆర్ పోస్టుపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. కొందరు నెటిజన్లు ఛార్జీల పెంపును విమర్శిస్తుండగా, మరికొందరు కాంగ్రెస్‌కు ఓటు వేసి బీఆర్ఎస్‌ను ప్రశ్నించడం ఏంటని కామెంట్లు చేస్తున్నారు.

# పాకిస్థాన్ లో జాఫర్ ఎక్స్ ప్రెస్ పై మరోసారి దాడి

ఢిల్లీ: పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు మరోసారి దాడికి గురైంది. క్వెట్టా, సిబి మధ్య గత నెలన్నర రోజుల్లో ఈ ప్రయాణికుల రైలుపై దాడి జరగడం ఇది ఆరోసారని స్థానిక మీడియా మంగళవారం వెల్లడించింది. ఈ వరుస దాడులతో ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సోమవారం క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని బోలన్ పాస్ సమీపంలోని ఆబ్-ఇ-గమ్ వద్ద సాయుధులు కాల్పులకు తెగబడ్డారు. రైలులో ఉన్న రైల్వే పోలీస్, ఇతర భద్రతా సిబ్బంది వెంటనే ఎదురుకాల్పులు జరిపారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారని రైల్వే అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని, అందరూ సురక్షితంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. గతంలోనూ ఇదే రైలుపై అనేకసార్లు దాడులు జరిగాయి. అక్టోబర్ 7న సింధ్ ప్రావిన్స్‌లో జరిగిన బాంబు పేలుడులో ఏడుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 24న బలూచిస్థాన్‌లోని మస్తుంగ్ ప్రాంతంలో జరిగిన మరో పేలుడులో 12 మంది గాయపడగా, రైలుకు చెందిన ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఏడాది మార్చిలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ కి చెందిన ఉగ్రవాదులు ఇదే రైలును హైజాక్ చేసి, 400 మందికి పైగా ప్రయాణికులను బందీలుగా పట్టుకున్నారు. 24 గంటల తర్వాత ఈ హైడ్రామా ముగియగా, 20 మంది భద్రతా సిబ్బందిని చంపినట్లు ఉగ్రవాద సంస్థ ప్రకటించింది.

## అంగరంగ వైభవంగా అయోధ్య ధ్వజారోహణం..
# కాషాయ పతాకాన్ని ఎగురవేసిన మోదీ

అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. బాలరాముడు కొలువైన ఈ ఆలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. గర్భగుడిపై కాషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్, యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ గర్భగుడిలో బాలరాముడికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

### ధ్వజారోహణం.. ప్రత్యేకతలివే..

అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తయ్యిందనే దానికి సంకేతంగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టాన్ని దాదాపు 7వేల మంది ప్రత్యక్షంగా తిలకించారు. గతేడాది జనవరి 22న ఈ ఆలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ చేసిన సంగతి తెలిసిందే. ఆలయ శిఖరంపై 42 అడుగుల ఎత్తులో మోదీ ఈ ధ్వజాన్ని ఎగురవేశారు. ఈ జెండా కాషాయవర్ణంలో 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పులో లంబకోణ త్రిభుజాకృతిలో ఉంది. దీనిపై రాముడి తేజస్సును, శౌర్యాన్ని సూచించేలా సూర్యుడు, కోవిదార చెట్టు, ఓం చిహ్నాలను బంగారు దారంతో చేతితో ఎంబ్రాయిడరీ చేశారు. ఐక్యత, సాంస్కృతిక పరంపర, రామరాజ్య ఆదర్శాలను ఈ జెండా ప్రతిబింబిస్తుంది. వాల్మీకి రామాయణం ప్రకారం.. కశ్యప మహాముని మందార, పారిజాత మొక్కలను కలపడంతో ఈ కోవిదార చెట్టు ఆవిర్భవించినట్లు చెబుతారు. ప్రాచీన కాలం నుంచే మొక్కలు అంటుకట్టే విధానం ఉందనే దాన్ని ఇది సూచిస్తుంది. ధ్వజారోహణ జరిగిన నేటి తేదీకి ప్రత్యేకత ఉంది. నేడు వివాహ పంచమి. ఇదేరోజున సీతారాముల కల్యాణం జరిగింది. ఇక, అభిజిత్ లగ్నంలో శ్రీరాముడు జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ విశిష్టమైన రోజున అదే అభిజిత్ లగ్న ముహూర్తంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల పారాచ్యూట్ తయారీ సంస్థ ఈ జెండాను తయారుచేసింది. సుదీర్ఘకాలం మన్నేలా పారాచ్యూట్ గ్రేడ్ వస్త్రంతో, పట్టుదారాలతో 25 రోజుల పాటు శ్రమించి దీన్ని తీర్చిదిద్దారు.

## హక్కుల గురించి మాట్లాడతారు కానీ...
# బాధ్యతల గురించి ఆలోచించరు

అమరావతి: రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి అందరూ మాట్లాడతారని, కానీ బాధ్యతల గురించి ఆలోచించరని, హక్కులతో పాటు బాధ్యతలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరిలోని మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కూర్మాల శ్రీ కనకపుట్లమ్మ, రేపు జరగనున్న 'స్టూడెంట్ మాక్ అసెంబ్లీ'కి ఎంపికైన సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను ఉండవల్లిలోని తన నివాసానికి పిలిపించి మాట్లాడారు. మంగళగిరి బీఆర్ నగర్‌లోని మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శ్రీ కనకపుట్లమ్మ, పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈ గౌరవాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా యువశక్తి ప్రాధాన్యత గురించి తరచూ చెబుతుంటారు. రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాలనే ఆలోచనను సీఎం గారితో చర్చించి నిర్ణయించాం" అని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ వివరించారు. "అమ్మకు చెప్పలేని పనులు చేయకూడదని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు నిన్నటి విలువల విద్యాసదస్సులో చక్కగా చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తాం. విద్యార్థులు బాగా చదువుకుని, ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. ప్రతి ఏటా స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహిస్తామని, కనకపుట్లమ్మను చూసి మరో పది మంది విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని అన్నారు. ఈ సందర్భంగా, "రేపటి మాక్ అసెంబ్లీలో మాకేమైనా సలహాలు, సూచనలు ఇస్తారా?" అని మంత్రి సరదాగా వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి సీఎం, స్పీకర్ హాజరవుతున్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మాక్ అసెంబ్లీకి ఎంపికవడంపై విద్యార్థిని ఆనందం వ్యక్తం చేస్తూ, ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పింది. ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం గతంలో కంటే మెరుగ్గా ఉందని తెలిపింది. దీనిపై స్పందించిన లోకేశ్, రాష్ట్రవ్యాప్తంగా సెంట్రలైజ్డ్ కిచెన్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులకు మరింత నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థిని కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పుట్టుకతో దివ్యాంగుడైన ఆమె తండ్రి రాము, ట్రై-స్కూటర్‌పై కూరగాయలు అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తున్నారని తెలుసుకున్నారు. తమ ఇద్దరు కుమార్తెలకు 'తల్లికి వందనం' పథకం అందుతోందని, తనకు రూ.6,000 పింఛన్ వస్తోందని రాము మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన లోకేశ్, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. "మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది. నాపై మరింత బాధ్యత పెరిగింది" అని అన్నారు. విద్యార్థిని శ్రీ కనకపుట్లమ్మ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మంత్రిని కలవడం పట్ల విద్యార్థిని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# దూసుకొస్తున్న 'సెన్యార్' తుపాను..

మొదటి పేజి తరువాయి

దక్షిణ బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) మంగళవారం ప్రకటించింది. ప్రస్తుతం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్న ఈ వ్యవస్థ, రాబోయే 24 గంటల్లో అండమాన్ సముద్రంలో వాయుగుండంగా బలపడనుంది. ఈ వాయుగుండం మరింత తీవ్రరూపం దాల్చి తుపానుగా మారితే దానికి 'సెన్యార్' అని పేరు పెట్టనున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సూచించిన ఈ పేరుకు 'సింహం' అని అర్థం. వాతావరణ శాఖ నిబంధనల ప్రకారం, వాయుగుండం తుపానుగా మారిన తర్వాతే అధికారికంగా పేరు ప్రకటిస్తారు. ఈ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలు, యానాంలో నవంబర్ 29న భారీ వర్షాలు, నవంబర్ 30న అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. అలాగే, నవంబర్ 27, 28 తేదీల్లో ఉరుములతో కూడిన జల్లులు పడొచ్చని హెచ్చరించింది. తమిళనాడులో నవంబర్ 24 నుంచి 30 వరకు పలు దఫాలుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, కేరళ, లక్షద్వీప్‌లలో కూడా వర్ష సూచన ఉందని తెలిపింది. అండమాన్ నికోబార్ దీవుల్లో రానున్న ఆరు రోజుల పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఇదిలా ఉండగా, కొమొరిన్ ప్రాంతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక సమీపంలో మరో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ వెల్లడించింది.

# ఇంకెంతకాలం.. ఏదో ఒక నిర్ణయం తీసుకోండి

ఎడతెగకుండా వస్తోన్న ఊహాగానాలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి స్పందించారు. ఆ వార్తలకు శుభం కార్డు వేసేలా కాంగ్రెస్ అధిష్ఠానం ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు ముగిసింది. దాంతో కర్ణాటక రాజకీయాలు వేడేక్కాయి. ఐదేళ్లూ సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారని ఒకవైపు డీకే చెప్తున్నా.. మరోవైపు సీఎం పదవిపై ఆశను పరోక్షంగా వ్యక్తంచేస్తున్నారు. కర్ణాటక రాజకీయాల్లో మరికొన్ని రోజుల్లో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయని ఇంకోవైపు విపక్ష నేతలు జోస్యం చెప్తున్నారు. "కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా తీవ్ర గందరగోళంలో ఉంది. మరికొన్ని నెలల్లో అనూహ్య పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీయవచ్చు" అని కేంద్ర మంత్రి కుమారస్వామి వాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సిద్ధూ స్పందన వచ్చింది.

## డిసెంబరు 6 నుంచి అమెరికాలో
# నారా లోకేశ్ పర్యటన... 8 వేల మందితో భారీ సభ!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోకి కొత్త పరిశ్రమలను ఆహ్వానించడంతో పాటు, ప్రవాసాంధ్రులను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఖరారైన షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు లోకేశ్ అమెరికాలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా తొలిరోజు డిసెంబర్ 6న డల్లాస్‌లో 'తెలుగు కమ్యూనిటీ విత్ నారా లోకేశ్' అనే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్ వంటి నగరాల్లోనూ పర్యటించి పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశాలున్నాయి. ఈ పర్యటనలో భాగంగా డల్లాస్‌కు సమీపంలోని గార్లాండ్‌లో ఉన్న కర్టిస్ కల్వెల్ సెంటర్‌లో ఒక భారీ సభను నిర్వహించనున్నారు. దాదాపు 8 వేల మంది ప్రవాసాంధ్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని, కెనడా నుంచి కూడా పలువురు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, పెట్టుబడులతో భాగస్వాములు కావాలని లోకేశ్ ఈ సభలో ప్రవాసాంధ్రులను కోరనున్నారు. టెక్, ఐటీ రంగాల్లో అవకాశాలు, యువ నాయకత్వం వంటి అంశాలపై చర్చించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సులో రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు సాధించినట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ స్ఫూర్తితోనే మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు తాజా పర్యటన చేపడుతున్నట్లు తెలుస్తోంది.

## ఇతర పార్టీల్లో గెలిచిన వారిని
# ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోం: జగ్గారెడ్డి

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఇతర పార్టీల మద్దతుతో గెలిచిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాము చేర్చుకోబోమని స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయనని అన్నారు. భార్య నిర్మలను అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపుతానని తెలిపారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి మాట్లాడినా తన నిర్ణయం మారదని స్పష్టం చేశారు. తాను ఎన్నికల బరిలో ఉండనని తేల్చిచెప్పారు. కాగా, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు, నోటిఫికేషన్ ఈ సాయంత్రం విడుదల కానుంది. 31 జిల్లాల్లోని 545 గ్రామీణ మండలాల్లోని 12,760 పంచాయతీలు, 1,13,534 వార్డుల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. మూడు విడల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.

# జీహెచ్ఎంసీ విస్తరణకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం

హైదరాబాద్: జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను మంత్రి శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాకుండా మరో డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు.

### క్యాబినెట్ మరిన్ని నిర్ణయాలు

2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలు, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానం , కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి, ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం, పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన, హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు, భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీఫైబర్ కేబుళ్ల ఏర్పాటు, భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపు, ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు, జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటు.

## ముంచుకొస్తున్న మరో తుపాను...
# రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు

అమరావతి: రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం, వాయుగుండంగా మారి రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. పంట నష్టం జరగకుండా రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా వరి కోతలు పూర్తిచేసిన రైతులు, తమ ధాన్యాన్ని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు ప్రభుత్వం తరపున రైతులకు ఉచితంగా టార్పలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతులు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించి వాటిని పొందవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. సముద్రం అలజడిగా ఉన్నందున మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తీరానికి తిరిగి రావాలని ఆదేశించారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు..

మొదటి పేజి తరువాయి

నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ
# సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

మదర్సా ప్రాంగణంలో పేలుడు పదార్థాల తయారీకి సంబంధించిన ఆధారాలు వెలుగులోకి రావడం పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. బాంబు పేలుడు కేసుకు సంబంధించి ఎన్ఐఏ దర్యాప్తులో కీలక ఆధారాల్ని వెలికితీసింది. సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ పిండి మరతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించి పేలుడు పదార్థాలు తయారు చేసినట్లు గుర్తించింది. ఈ ఘటనపై ఒవైసీ స్పందించారు. 'మదర్సాలో ఒక గదిని కూడా నిర్మించలేని మూర్ఖులు బాంబులు తయారు చేసి ముస్లిం సమాజానికి చెడ్డ పేరు తెస్తున్నారు' అని ఆయన మండిపడ్డారు. ఇలాంటి చర్యలు దేశ భద్రతకు ముప్పు కలిగించడమే కాకుండా, ముస్లింలపై అనవసర అపవాదాలు మోపడానికి కారణమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశద్రోహ చర్యల కారణంగా 14 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనను ప్రస్తావించిన ఒవైసీ.. 'మరణించిన వారిలో హిందువులు మాత్రమే కాదు, ముస్లింలు కూడా ఉన్నారు. దేశానికి శత్రువులైన వారు ముస్లింలకూ శత్రువులే' అని స్పష్టం చేశారు.

# డిసెంబర్ 8, 9న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

మొదటి పేజి తరువాయి

ఈ సదస్సుతో పాటు రాష్ట్రానికి అత్యంత కీలకమైన దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ విడుదల చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ అంశాలపై వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. మంగళవారం నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఈ అంశాలపై వరుస సమావేశాలను నిర్వహిస్తూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ, 2047 నాటికి తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించిన తెలంగాణ రైజింగ్ దార్శనిక పత్రంపై తుదిమెరుగులు దిద్దనున్నారు. ఈ వరుస సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంశాల వారిగా జరిగే సమీక్షల్లో సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొంటారు.

**నవంబర్ 25 : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ**

**నవంబర్ 26 : లాజిస్టిక్స్, సమ్మిట్ ఏర్పాట్లు**

నవంబర్ 27 : మౌలిక వసతులు, అభివృద్ధి (పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, రవాణా, రోడ్లు - భవనాలు, ఆర్థిక, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, మున్సిపల్ వ్యవహారాలు)

నవంబర్ 28 : విద్య, యువజన సంక్షేమం, (క్రీడలు, నైపుణ్యత, టూరిజం, దేవాదాయ శాఖ)

నవంబర్ 29 : వ్యవసాయం, అనుబంధ విభాగాలు, సంక్షేమం (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ)

నవంబర్ 30 : ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని నగర మేయర్



పునుకొల్లు నీరజ తెలిపారు. రఘునాథపాలెం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఖమ్మం నియోజక వర్గం సంబంధించి 996 మహిళా సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా,



ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న బియ్యం ప్రభుత్వం అందించడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు పలు చోట్లకు వెళ్లి పని చేసుకునే సౌలభ్యం లభించిందని అన్నారు. మహిళా



సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళలు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు ఐకమత్యంతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి చేరుకోవాలని మేయర్ ఆకాంక్షించారు. రఘునాథ పాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ మంత్రివర్యులు అమలు చేస్తున్నారని, ఇక్కడే సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, స్వామి నారాయణ విద్యాసంస్థలు, మెడికల్ కళాశాల సైతం ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. పిల్లలను మంచిగా చదివించి, ఉన్నతులను చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ, ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించి 1395 మహిళా స్వయం సహాయక సంఘాలకు గాను, 996 సంఘాలకు 99.95 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన డబ్బును స్వయం



సహాయక సంఘ సభ్యులు ఒక గ్రూప్ గా కూర్చొని, ఆలోచన చేసి, సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మనకు ఇచ్చిన దానిని పదింతలు చేసేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై. హన్మంత రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కార్పొరేటర్లు లక్ష్మి, నీరజ, వైష్ణవి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ఏపిఎం జ్యోతి, మండల సమాఖ్య బాధ్యులు శ్రీలక్ష్మి, ఉపేంద్రమ్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ హెూమ్స్ నూతన ప్రారంభోత్సవం

## భూమి పూజకు హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, జనసేన ఇన్చార్జి నాగ శ్రీను రాయల్,



నేటి శుభోదయ 25 నవంబర్ పల్నాడు జిల్లా వినుకొండ: పల్నాడు జిల్లాస్థానిక వినుకొండ పట్టణం,వెల్లటూరు రోడ్ లో గల గుడ్ షెఫర్డ్ స్కూల్ కు అతి చేరువలో అక్షయ హెూమ్స్" నూతన ప్రారంభోత్సవం సందర్భంగా 26-11-2025(బుధవారం)వ తేదీన భూమి పూజ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జి .వి ఆంజనేయులు హైదరాబాద్ లో గల శివశక్తి ఆఫీస్ నందు కలిసి భూమి పూజ కార్యక్రమం ఆహ్వాన పత్రికను వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ కొంజేటి నాగశ్రీను రాయల్ తో కలిసి అందచేసిన అక్షయ హెూమ్స్ ప్రతినిధులు అందచెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంది కొండలరావు మరియు షాను పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా ఎస్ పి ని కలిసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి

## ఎంపీ ఆఫీసులో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



నంద్యాల, నేటి శుభోదయ ::: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని, అన్ని వర్గాల సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తోందని, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా జిల్లాలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా ఎస్ పి సునీల్ షారాన్ ను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో సమస్యలు ఎక్కువ ఉన్నాయని వాటి పరిస్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ఎంపీ నిధులు పెంచాల్చిన అవసరం ఉందన్నారు. ఎంపీ కార్యాలయం వచ్చిన వారి వినతులు ఆయా శాఖ అధికారుల సహకారంతో పరిష్కరిస్తున్నామని, కొన్నింటికి దశలవారీగా పరిష్కారం చూపుతామని బైరెడ్డి హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేసేందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రాజకీయాల్లోకి వచ్చారని, ఎంపీగా పని వత్తిడి ఎక్కువ ఉన్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ శబరి పనిచేస్తున్నారని, ప్రజల దీవెనలు ఆమెకు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ ఎ. వెంకటరంగయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ మెంబర్ పెరుమాళ్ళ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విజయగౌరి, టీడీపీ నాయకులు భవనశి పుల్లయ్య, కోడూరు సంజీవరెడ్డి, బైరెడ్డి అభిమాన సంఘం నాయకులు గోపాల్ యాదవ్, నందకుమార్ యాదవ్, గోరుకల్లు ఎరుకలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జాబ్ మేళా నిర్వహణ

## ఖమ్మం జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్

## మహిళా అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలి

## ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని నిరుద్యోగ మహిళలు (ఫీమేల్ అభ్యర్థులు) ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (నవంబర్ 26)న బుధవారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటాక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 55 సంవత్సరాల వయస్సు గల మహిళలు మాత్రమే అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 20 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల మహిళలు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9393566588 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 19 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

## అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన 19 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందించారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపించారు. అందులో నలుగురు మహబూబాబాద్ జిల్లా,14 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, ఒకరిని ఇతర విభాగానికి కేటాయిస్తు బదిలీ చేశారు.

# "ఈటివి" మల్లిక్ కు మాతృవియోగం

## సండ్ర పలువురి ప్రముఖుల పరామర్శ



ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ ::: ఈటీవీ బ్యూరో 'పూర్వం ముదిగొండ ఈనాడు రిపోర్టర్ గా సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన బస్వోజు మల్లిక్ కు మాతృవియోగం చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ పాలేరు 'సత్తుపల్లి 'సీనియర్ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మంగళవారం ఉదయం ముదిగొండ లోని మల్లిక్ స్వగృహం సందర్శించి వారి తల్లి భౌతిక ఖాయం వద్ద పుష్పగుచ్ఛలుంచీ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఈసందర్భంగా పరామర్శించి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. సండ్ర తో పాటు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బంకా మల్లయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, సిపిఎం నాయకులు కట్టకూరు ఉపేందర్, సీనియర్ నాయకులు మందరపు వెంకన్న, వెంకటాపురం మాజీ సర్పంచ్ కోటి అనంత రాములు, టిడిపి నాయకులు గుర్రం సంగయ్య, సిపిఎం నాయకులు రాయల వెంకటేశ్వర్లు, రాయల శ్రీనివాసరావు, షేక్ లాల్ సాహెబ్, నాగర్జున, ఇతర గ్రామ పెద్దలు ఉన్నారు.

# పులిగడ్డ సర్కిల్ వద్ద కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి -రమేష్ బాబు

అవనిగడ్డ, నవంబర్ 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ



కార్యక్రమం చేపట్టిందని అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మంగళవారం అవనిగడ్డ మండలం పులిగడ్డ సర్కిల్ వద్ద నిర్వహించిన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కూరగాయలు షాపులు, ఫ్రూట్ షాపులు, ఆటో స్టాండ్, బస్ స్టాండ్, వద్ద ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్లి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని



నిర్వహించారు, ప్రతి ఒక్కరికి వైద్య విద్య అందాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి త్వరితగతిన కొన్ని కాలేజీలను పూర్తిచేసి ప్రారంభించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పీపీపీ విధానాన్ని అమలు చేస్తుందని, ఈ విధానం అమలు ద్వారా వైద్యవిద్య పేదలకు దూరం అవుతుందని ప్రజలకు వివరించారు.ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, వైఎస్ఆర్సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండలం, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు (బాలు), నాగాయలంక మండలం వైఎస్ఆర్సీపీ ప్రచార విభాగం అధ్యక్షులు గుంటూరు సురేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



సీనియర్ నాయకులు మద్దాలి వీరాస్వామి, పార్టీ నాయకులు కొల్లాల మధుసూదనరావు, గరికపాటి కృష్ణారావు, బొర్రా రామకృష్ణ, చెన్ను వెంకటేశ్వరరావు, నాగిడి శ్రీను, తోట సాయిబాబు, చిట్ట బాల పాపారావు, యాసం శ్రీను, గరికపాటి ఆంజనేయులు, దాసినేని శ్రీను, పార్టీ కార్యకర్తలు, మరియు స్థానిక గ్రామస్థులు తదితరులు స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణలో పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు.

# ఉపాధ్యాయులు గవర్నమెంట్ అకౌంట్లో దాచుకున్న ఇన్సూరెన్స్ అమౌంట్, జిపిఎఫ్ అమౌంటు, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

## పిఆర్టియు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి)





ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ట్రైనింగ్ సెంటర్ ను పిఆర్టియు మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు ( వైవి), వైరా మండల శాఖ సందర్శించి పిఆర్ టి యు ఖమ్మం జిల్లా శాఖ చేపట్టబోయే 30 గంటల నిరాహార దీక్షను ఉపాధ్యాయులందరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ, ఉద్యోగ వృత్తిలో ఉండి ప్రభుత్వానికి సేవలు అందించి మన జీతం నుంచి కట్ చేసి దాచుకున్నటువంటి ఇన్సూరెన్స్ అమౌంట్, జిపిఎఫ్ అమౌంటు తక్షణమే చెల్లించాలని అదేవిధంగా రిటైర్ అయిన ఉపాధ్యాయుల గ్రాట్యూటీ, పెండింగ్



బిల్లులు, డిఏ లు వెంటనే రిలీజ్ చేసి పిఆర్సిని తక్షణమే చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, మండల ప్రధాన బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి, అన్నాబత్తుల రమేష్, సూర్యదేవర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం కేసు...

## జోగి రమేశ్ సహా ఏడుగురికి రిమాండ్ పొడిగింపు



విజయవాడ, నవంబర్ 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నకిలీ మద్యం కేసులో నిందితులకు విజయవాడ ఎక్సైజ్ కోర్టు రిమాండ్ పొడిగించింది. నకిలీ మద్యం కేసులో వైకాపా నేత, మాజీమంత్రి జోగి రమేశ్, జోగి రాము, అద్దేపల్లి జనార్ధన్రావుతో పాటు మరో నలుగురు నిందితుల రిమాండ్ గడువు మంగళవారం తో ముగియడంతో ఇవాళ కోర్టులో హాజరుపర్చారు.దీంతో నిందితుల రిమాండ్ను డిసెంబరు 9 వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# మాది రైతు ప్రభుత్వం

## రైతు పక్షపాతిగా సీఎం నారా చంద్రబాబు పనిచేస్తున్నారు

## రైతుల మేలుకోసమే రైతన్నా, మీ కోసం

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: మాది మంచి రైతు ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపతిగా పాలన చేస్తున్నారు, రైతల మేలుకోసం రైతన్నా, మీ కోసం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే



బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి ఆవరణలో రైతన్నా, మీకోసం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ, మైకనేజేషన్ టెక్నాలజీ, ప్రకృతి వ్యసాయం, ఆధునిక టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, పెట్టుబడి సాయం రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మా ఉమ్మడి ప్రభుత్వం అని, ఉమ్మడి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. 'రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని ఈ నెల నవంబర్ 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే లక్ష్యంతో ఉమ్మడి ప్రభుత్వం పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తోందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు, ఈ పంచ సూత్రాల ద్వారా వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకొచ్చి, అన్నదాతలకు అన్నివిధాలా అండగా సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, రైతులు చంద్రుడు, శివ, కరీం, సత్యం రెడ్డి, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూలిన హై లెవెల్ వంతెన పిల్లర్



వైరా నవంబర్ 25 నేటి శుభోదయ : వైరా మండలం లోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం వద్ద వైరా నదిపై చేపట్టిన హై లెవెల్ వంతెనకు చెందిన ఒక పిల్లర్ సోమవారం నిట్ట నిలువునా కూలిపోయింది. ఆ సమయంలో కూలీలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిపోయింది నాసిక నిర్మాణంతో ఈ పిల్లర్ కూలిపోయిందని స్థానికుల ఆరోపిస్తున్నారు అయితే పిల్లర్ చుట్టూ ఉన్న మట్టిని తొలగించే సమయంలో ఎక్స్ కవ్వేటర్ ఢీకొనడంతో పిల్లర్ కూలిపోయిందని ఆర్ అండ్ బి అధికారులు వివరణ ఇచ్చారు మండలంలోని కనిగిరి సిరిపురం స్నానాల లక్ష్మీపురం గ్రామాల మధ్య ఉన్న వైరా నదిపై రాఫ్ట్ పద్ధతిలో దాదాపు 6 కోట్లు వ్యయంతో ఈ హై లెవెల్ వంతెన నిర్మాణాన్ని చేపట్టారు. సిరిపురం నుంచి స్నానాల లక్ష్మీపురం గండగల పాడు మీదుగా జాతీయ ప్రధాన రహదారి వరకు 30



కోట్లతో రెండు వరసల రోడ్లు అభివృద్ధితో పాటు వైరానది పై ఈ హై లెవెల్ వంతెననిర్మిస్తున్నారు. 13 పిల్లర్లతో ఈ వంత నిర్మాణాన్ని చేపట్టారు ఇప్పటివరకు 12 పిల్లర్లు నిర్మించారు. ఇంకొక పిల్లర్ మాత్రమే నిర్మించాల్సి ఉంది అయితే ఈ దశలోనే సిరిపురం వైపు ఒక పిల్లర్ కుప్పకూలిపోయింది బురదలో పిల్లర్ కూలిపోవడంతో దాని ఆనవాలు కూడా కనిపించని పరిస్థితి.స్నానాల లక్ష్మీపురం వైపు ఇప్పటికే పిల్లర్ల పైన స్లాబ్ నిర్మాణం చేపట్టారు ఈ దశలో ఒక పిల్లర్ కూలిపోవడంతో ఈ నిర్మాణంలోని నాణ్యత పై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వెంటనే వంతెన నిర్మాణ పనులపై నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# వైరా మండలంలో రిజర్వేషన్లు ఖరారు

## 22 పంచాయతీలకు రిజర్వేషన్ ప్రకటించిన అధికారులు




నవంబర్ 25 నేటి శుభోదయ: వైరా మండలంలోని 22 పంచాయతీలకు రిజర్వేషన్లు అధికారులు ప్రకటించారు వైరా మండలంలోని సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు చేశారు మహిళా రిజర్వేషన్లను లాటరీ లో ఎంపిక చేశారు గతంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కేటాయించగా అప్పట్లో ఎక్కువ సంఖ్యలో బీసీలకు సీట్లు కేటాయించారు కోర్టు తీర్పు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈసారి మొత్తం రిజర్వేషన్లను 50 శాతం పెంచకుండా సర్దుబాటు చేశారు దీంతో పంచాయతీల్లో సందడి నెలకొంది



వైరా మండలంలో 22 పంచాయతీలలో ఎస్టీలకు ఖానాపురం ఎస్సీలకు పాలడుగు ముసలమడుగు కొండ కుడిమ గన్నవరం ఎస్సీ మహిళలకు రెబ్బవరం పుణ్యపురం అష్టగుర్తి బీసీలకు సిరిపురం లింగన్నపాలెం బీసీ మహిళలకు గోవిందపురం రిజర్వ్ చేశారు ఓసి జనరల్ కు గొల్లపూడి స్నానాల లక్ష్మీపురం స్టేజి పినపాక నారపనేని పల్లి గొల్లినపాడు వల్లపురం ఓసి మహిళలకు తాటిపూడి గరికపాడు విప్పల మడక కొస్టాటల దాచపురం గ్రామాలను ఖరారు చేశారు. 22 పంచాయితీలలో ఎస్సి 7 ఎస్టి 1 బీసీ మూడు జనరల్ 11 మహిళా రిజర్వేషన్లు తొమ్మిదిగ నిర్ణయించారు. దీంతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది

# ప్రభుత్వ వైఖరి బాధ్యతారాహిత్యం




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్లో జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 30 సంవత్సరములు పైగా ప్రభుత్వ రంగానికి సేవలు అందించి ఉద్యోగ విరమణ అనంతరం న్యాయబద్ధంగా రావలసిన ఆర్థిక ప్రయోజనాలను



విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ కేవలం పెన్షన్ మాత్రమే ప్రతినెలా ఇస్తూ మిగిలిన అన్ని ప్రయోజనాలను విడుదల చేయకుండా వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ విధానాలకు స్థానిక ఎన్నికలలో చేదు అనుభవాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు గతంలో రిటైర్డ్ ఉద్యోగులంతా సహకరించాలని కానీ నేడు పెన్షనర్ల సహకారంతో బాధ్యతలు చేపట్టిన ప్రస్తుత ప్రభుత్వం వారిని తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నదని ప్రభుత్వ వైఖరి పట్ల పెన్షనర్లందరూ విసిగి వేసారి ఉన్నారని దాని ప్రభావం స్థానిక ఎన్నికలలో పడకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులను చర్చలకు పిలిచి పరిష్కారం కోసం వెంటనే కృషి ప్రారంభించాలని వారన్నారు. జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు, పి సాంబశివరావు, ఆర్ దుర్గాదేవి, జిల్లా నాయకులు టీ జనార్ధన్, ఎస్ ఉపేందర్ రావు, సుగుణ రాజేంద్రన్, జానయ్య, కాజా మొయినుద్దీన్, వజ్జా శ్రీనివాసరావు, సి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు అశ్లీల నృత్యాలు

## విధుల నుంచి తొలగించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



కంకిపాడు, నవంబర్ 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కంకిపాడు సర్కిల్ సీఐ జీప్ డ్రైవర్ అజయ్ కుమార్ చిన్నారుల ఎదుట అశ్లీల నృత్యాలు చేయడంపై కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న హోంగార్డు అజయ్ కుమార్ అసభ్యకర నృత్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతన్ని విధుల నుంచి తప్పించారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడంపై జిల్లా ఎస్పీ మండిపడ్డారు. హోంగార్డు నృత్యాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని స్థానిక పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీస్ సిబ్బంది ప్రవర్తన పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచేలా ఉంచాలని, అప్రతిష్ఠకు గురి చేసేలా ఎవరు వ్యవహరించినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టకు డిసెంబర్ మొదటి వారంలో

# కుడి ఎడమ కాలువలకు నీళ్లు విడుదల చేస్తాం

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులతో అఖిలపక్ష నాయకుల సమావేశం లో వెల్లడి



వైరా నవంబర్ 25 నేటి శుభోదయ: వైరా నియోజవర్గ కేంద్రంలో మంగళవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నీటిపారుదల శాఖా అధికారులు, అఖిల పక్ష నాయకులు, రైతులతో సమావేశమై వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు శుభవార్త చెప్పారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులు రెండు పంటలు పండించుకునే విధంగా ఇటీవల కాలంలో 100 కోట్లు వెచ్చించి సీతారామ ప్రాజెక్ట్ నుంచి రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్కు అనుసంధానం చేసి వైరా రిజర్వాయర్ కు ఎప్పుడు నిండుకుండ లాగా ఉంచే విధంగా ఏర్పాటు చేసి తద్వారా రైతులకు రెండు పంటలు పండించుకునేందుకు నీళ్ల పుష్కలంగా ఇవ్వాలని ఏర్పాటు చేసినాము అనిదాంట్లో భాగంగానే రబీ పంట సాగు డిసెంబర్ మొదటి వారంలో కుడి ఎడమ కాలువల ద్వారా నీళ్లు విడుదల చేస్తామని అఖిలపక్ష నాయకులతో వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులతో సమావేశమై ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మచ్చ వెంకటేశ్వరరావు(బుజ్జి), కట్ల సంతోష్, శ్రీరామనేని భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పమ్మి అశోక్, యమసాని వెంకటేశ్వరావు, మోత్కూరి వెంకటేశ్వరావు, బొజ్జ రెడ్డి, చింతనిప్పు శ్రీను, శీలం చంద్రశేఖర్ రెడ్డి, షేక్ మౌలాలి, షేక్ సైదా, పొట్టపల్లి శ్రీను, కోసూరి వెంకటరమణ, తుమ్మల సత్యం, గుత్తా రామారావు, నార్వనేని అశోక్, మంచాల జయరాజు, గుత్తా కళావతి, షేక్ మాస్తాన్, గొల్లపూడి కృష్ణారావు, నాగబోయిన కృష్ణ, శీలం సురేందర్ రెడ్డి, గోసు రాధాకృష్ణ, జవ్వాజి నాగరాజు, గుజ్జర్లపుడి చార్లెస్, అయిలూరి కోటా రెడ్డి, పుల్లం రాజు, షేక్ అల్లిసాహెబ్, యరమాల కృష్ణ రెడ్డి, కారుమంచి లచ్చులు, వున్నావరపు కొండలు, సూర్యదేవర శ్రీధర్, కొల్లి రమేష్,నీటిపారుదల శాఖ అధికారి డిఈ శ్రీను తదితరులు పాల్గొన్నారు...

# యువశక్తే భారతీయ ఆత్మ

### ప్రపంచం మనవైపే చూస్తోంది
### యువతే దేశ గతిని మార్చే శక్తి
### బిజెపి జాతీయ నాయకులు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి
### ఖమ్మంలో ఉత్సాహంగా 'యూనిటీ రన్'
### సర్దార్ పటేల్ 150వ జయంతి వేళ ఖమ్మంలో భారీ ర్యాలీ
### మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం
### యూనిటీ రన్లో యువత సామూహిక ప్రతిజ్ఞ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ పటంలో భారతదేశం అంటే కేవలం భౌగోళిక సరిహద్దులు కలిగిన దేశం మాత్రమే కాదు, అది ఉప్పొంగుతున్న యువశక్తికి ప్రతీక అని, మనది అలుపెరుగని



'యువ భారత్' అని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఉద్ఘాటించారు. ప్రపంచంలో మరే దేశానికి లేని విధంగా అత్యధిక యువ జనాభా కలిగిన ఘనత మన సొంతమని, ఈ యువశక్తిని సద్వినియోగం చేసుకుంటే విశ్వగురువుగా భారత్ అవతరించడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు." భారత ఉక్కుమనిషి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏక్ భారత్-ఆత్మనిర్భర్ భారత్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఖమ్మంలో 'యూనిటీ రన్' (ఐక్యతా పరుగు)ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో కలిసి సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి, పచ్చజెండా ఊపి ఈ భారీ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి



సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ సమైక్యత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషిని కొనియాడారు. నేటి యువత పటేల్ స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా క్రీడా మైదానాల్లోనూ తమ సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై భారతీయ జెండాను రెపరెపలాడించేలా మన యువత ఎదగాలని, క్రీడల్లో రాణించే వారికి తన వంతు సహాయ సహకారాలు,




ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని, పోటీతత్వాన్ని పెంచుతాయని తెలిపారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని సూచించారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్ష అనే మూడు ఆయుధాలతో ముందుకు సాగితే మనిషి సాధించలేనిది ఏదీ లేదని ఉద్బోధించారు. క్రీడల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం సర్దార్ పటేల్ స్టేడియం నుండి ప్రారంభమైన ఈ 'యూనిటీ రన్' ఖమ్మం నగర పురవీధుల గుండా అట్టహాసంగా సాగింది. దాదాపు వెయ్యి మందికి పైగా పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ వాలంటీర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలు చేబూని ఉత్సాహంగా కదిలారు. బాలబాలికలు భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ చేసిన దేశభక్తి గీతాలాపనలు, నృత్యాలు చూపరులలో దేశభక్తిని రగిలించాయి. ర్యాలీ ఇల్లందు క్రాస్ రోడ్, జడ్పీ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుంది. అక్కడ



అందరూ కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. చివరగా పెవిలియన్ గ్రౌండ్ వరకు చేరుకున్న ప్రదర్శన ఒక అర్థవంతమైన ముగింపుకు వేదికైంది. సమాజానికి పెనుముప్పుగా మారుతున్న గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుతామని విద్యార్థులు, నాయకులు ప్రతినబూనారు. ఖమ్మం



జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, సునీల్ రెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్లు నాయుడు రాఘవరావు, రవి రాథోడ్, సైదేశ్వర రావు, సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు అతిథులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

# ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం

### సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రత్యేక జీవో తీసుకొచ్చిన ఘనత ఎంఎల్ఏ పల్లె సింధూరమ్మ
### బాబా వేడుకలకు మంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రినీ కోరిన ఎమ్మెల్యే
### అసెంబ్లీ వేదికగా సత్యసాయి బాబా వేడుకలపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావనతో ప్రభుత్వం ప్రత్యేక చొరవ
### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో వెంటనే స్పందించిన కూటమి ప్రభుత్వం
### రాష్ట్ర ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు,సత్యసాయి ట్రస్ట్ సహకారంతో కనీవినీ ఎరుగని రీతిలో పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
### ఎంతో దిగ్విజయంగా పూర్తియైన బాబా శత జయంతి వేడుకలు
### భాస్వాములైన ప్రభుత్వ అధికార యంత్రాంగానికి ,సత్యసాయి ట్రస్ట్ సభ్యులకు, సాయి భక్తులకు శతకోటి వందనాలు
### బాబా శత జయంతి వేడుకల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూరమ్మది ప్రత్యేక ముద్ర



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించి అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇవ్వాలని గత ఫిబ్రవరి 25 న ముఖ్యమంత్రి చంద్రబాబు కు లేఖ ద్వారా కోరారు. అలాగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో బాబా వేడుకలపై పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి మే 6న బాబా శత జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించేలా స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు ప్రభుత్వం ప్రత్యేక జీవో మంజూరు చేసింది. అదేవిధంగా ఇదే అసెంబ్లీ సమావేశాల్లోనే బాబా వేడుకల ఏర్పాట్లకు రాష్ట్ర మంత్రుల కమిటీ ఏర్పాటు చేసి పుట్టపర్తిలో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర కోరిక మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి నవంబర్ లో బాబా 100వ జయంతి ఉత్సవాల సందర్భంగా మంత్రుల కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రజా సమస్యలతో పాటు సత్యసాయి బాబా శత జయంతి



వేడుకలపై గట్టిగా ప్రస్తావించడంతో కూటమి ప్రభుత్వం స్పందించి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయడంతో శత జయంతి వేడుకలు నవంబర్ 13 నుంచి 23 వరకు అధికారికంగా ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా బాబా శతజయంతి వేడుకలను నిర్వహించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,మంత్రులు పయ్యావుల కేశవ్,అనగాని సత్యప్రసాద్,సత్యకుమార్, సవితా,కందుల దుర్గేష్,ఆనం రామనారాయణ రెడ్డి,తోపాటు బీసీ జనార్ధన రెడ్డి విచ్చేశారు. అదేవిధంగా బాబా వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి , దేశ ప్రధాని నరేంద్ర మోడీ , ,మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, త్రిపుర , ఒడిస్సా , గవర్నర్లు ఆనంది పెన్ , చంద్రశేఖర్ హెచ్ విజయ శంకర్ ,కేంద్ర మంత్రులు నితిన్ గడ్కారీ ,పీయూష్ గోయల్ ,రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి లోకనాథ్ మురుగన్, తోపాటు పలు సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాదులు ,వివి ఐ పి ,వీఐపీలు , ప్రముఖులు సచిన్ టెండూల్కర్,ఐశ్వర్య రాయ్, ఎన్వీ రమణ ,వంటి ఎందరో ప్రముఖులు విచ్చేశారు. సత్యసాయి జిల్లాలో కు గ్రామమైన పుట్టపర్తి ప్రపంచవ్యాప్తంగా ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారిపోయింది. బాబా శతజయంతి వేడుకలు కనివిని రీతిలో నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయం .బాబా 100 వ జయంతి వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వాన్ని ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఒప్పించి వేడుకలు కూటమి ప్రభుత్వం లో అధికారికంగా ఘనంగా నిర్వహించి ఎంతో దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి సత్యసాయి బాబా భక్తులు, పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయులు గవర్నమెంట్ అకౌంట్లో దాచుకున్న ఇన్సూరెన్స్

### జిపిఎఫ్ అమౌంటు మరియు పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

### పిఆర్టియు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు



వైరా నవంబర్ 25 నేటి శుభోదయ: వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ట్రైనింగ్ సెంటర్ ను పిఆర్టియు మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి మరియు వైరా మండల శాఖ సందర్శించి పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా శాఖ చేపట్టబోయే 30 గంటల నిరాహారదీక్షనుఉపాధ్యాయులందరూ జయప్రదం చేయాలని కోరారుఈ సందర్భంగా యలమద్ది వెంకటేశ్వర్లు వైవి మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ, ఉద్యోగ వృత్తిలో ఉండిప్రభుత్వానికి సేవలు అందించి మన జీతం నుంచి కట్ చేసి దాచుకున్నటువంటి



ఇన్సూరెన్స్ అమౌంట్ మరియు జిపిఎఫ్ అమౌంటు తక్షణమే చెల్లించాలని అదేవిధంగా రిటైర్ అయిన ఉపాధ్యాయుల గ్రాట్యూటీ, పెండింగ్ బిల్లులు, డి ఎ లు వెంటనే రిలీజ్ చేసి పిఆర్సిని తక్షణమే చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మండల ప్రధాన బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి అన్నాబత్తుల రమేష్, సూర్యదేవర సురేష్ తదితరులు పాల్గొన్నారు



## మానసిక ప్రశాంత ముఖ్యం వెల్నెస్ ట్రైనర్ అంజనీ




మంథని, నవంబర్-26, నేటిశుభోదయ: మనిషి జీవితంలో మానసిక ప్రశాంతతే అన్నింటికంటే ముఖ్యమైందని వెల్నెస్ ట్రైనర్, మంథని అగ్రికల్చర్ ఏడి అంజనీ అన్నారు. మంగళవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ నేటి సమాజంలో యువత తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. . తమ జీవితంలో తీసుకునే నిర్ణయాల్లో ఏర్పడే గందరగోళంతోనే ఇలాంటి పరిస్థితి ఉంటుందన్నారు. ఎప్పుడైతే మానసికంగా ప్రశాంతత అలవాటు అవుతుందో అప్పుడు తాము తీసుకున్న నిర్ణయం పై ఓ అంచనా ఉంటుందన్నారు.ఆవేశంలో తీసుకుని నిర్ణయాలు ఇబ్బందులకు దారి తీస్తాయన్నారు తల్లిదండ్రులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారిని ఇబ్బందులు గురి చేసే విధంగా ప్రవర్తించవద్దన్నారు. నిత్యం సాధన ద్వారా మనసును అదుపులో ఉంచే విధంగా ప్రాక్టీస్ చేయాలన్నారు. ఎంత పెద్ద సమస్యనైనా వెల్నెస్ ట్రీట్మెంట్ ద్వారా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. కృతజ్ఞత అనేది ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తమకు సహకరించిన ప్రతి ఒక్కరి పట్ల అదే భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ సలీం, స్టూడెంట్ కౌన్సిలర్ ఎల్ ఆర్ కే రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటన్ మిల్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం -ఎంపీ గురుమూర్తి



పులిచెర్ల, నవంబర్ 25,(నేటి శుభోదయ) :తిరుపతి కాటన్ మిల్లు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు ఎంపీ గురుమూర్తిని కలిసి తమ సమస్యలను వివరించారు. మిల్లు మూతపడిన తర్వాత తమకు రావాల్సిన జీతాలు, పీఎఫ్, గ్రాట్యూటీ వంటి బకాయిలు ఇంకా చెల్లించకపోవడం వలన తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. 1997 నుంచి పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటివరకు గ్రాట్యూటీ చెల్లించలేదని, 110 మంది శాశ్వత ఉద్యోగులకు గత 10 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని ఎంపీకి వివరించారు. అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పూర్తి గ్రాట్యూటీ ఇవ్వలేదని, వారికి కేటాయించిన క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.గతంలో తమ పక్షాన నిలబడి ఈ సమస్యలను పార్లమెంట్‌లో పలుమార్లు ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు ఎంపీ గురుమూర్తికి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అప్పటి కేంద్ర జౌళి శాఖా మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి ప్రత్యేకంగా కోరిన విషయాన్ని గుర్తు చేశారు. మిల్లు పునరుద్ధరణకంటే ముందుగా పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరగా, ఆ సమయంలో ప్రభుత్వం మొత్తం బకాయిలను చెల్లించి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కరించబడకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను మరోసారి పార్లమెంట్ వేదికగా బలంగా వినిపించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి వారికి హామీ ఇచ్చారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం





చింతూరు డివిజన్(నేటి శుభోదయ) నవంబర్ 25: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లో భాగంగా మంగళవారం చింతూరు మండలం కొత్తపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ నుండి రైతులకు చేస్తున్న సహాయం వ్యవసాయ మెలుకువలు సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ పసుపులేటి సాల్మన్ రాజు, మాజీ సర్పంచ్ కరణం లక్ష్మణ్ , విఆర్ఓ మండల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన జాదవ్ ధారసింగ్ నాయక్ , పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా రాజకీయ పరిణామాలు, పార్టీ బలపరిచే చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు జిల్లా కేంద్రంలో ముఖ్యమైన సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు



నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ (25నవంబర్) : వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన జాదవ్ ధారసింగ్ నాయక్ , పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా రాజకీయ పరిణామాలు, పార్టీ బలపరిచే చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు జిల్లా కేంద్రంలో ముఖ్యమైన సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా ధారసింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ , సీనియర్ నాయకులు రామచంద్రరెడ్డి , పీలారం మహిపాల్ రెడ్డి , కిషన్ నాయక్ ని, గొట్టిముక్ల శ్రీనివాస్ గారిని, అలాగే సీనియర్ నాయకులు అనంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కాంగ్రెస్ కార్యకర్తల ఐక్యత, ప్రజల సమస్యలపై పార్టీగా పోరాడే దిశగా చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించుకున్నారు. నాయకత్వం మారిన తర్వాత పార్టీ పునర్వ్యవస్థీకరణ, యువతను ప్రోత్సహించడం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పార్టీ పాత్రను మరింత బలపరిచే అంశాలపై అందరూ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.




# క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమం

## – ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## మీ డబ్బు, మీ హక్కు పై ఈ నెల 28న జిల్లాలో శిబిరం

ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు, మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4 న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమం అక్టోబర్ 01 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని అన్నారు. క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని కలెక్టర్ తెలిపారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతను అనుగుణంగా ఉందని తెలిపారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయని కలెక్టర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోను ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ నెల 28 న (శుక్రవారం) ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు, బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిభిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా పొందొచ్చని, ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ లో భాగస్వామ్యమైన రైతులకు బహుముఖ ప్రయోజనాలు

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అత్యాధునిక ఆక్వా సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై.... నందివాడ మండల రైతాంగంతో సమావేశమైన ఎమ్మెల్యే రాము. పైలెట్ ప్రాజెక్టుగా నందివాడ ఎంపిక కావడం సంతోషకరం.



నందివాడ, నవంబర్ 25 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) ఆక్వా రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ శిక్షణ నందివాడ మండలంలో ప్రారంభం కావడం సంతోషకరమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకొని దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆత్యాధునిక ఆక్వా పద్ధతులపై రైతులకు శిక్షణ కల్పించేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే నెక్స్ట్ ఆక్వా శిక్షణ పై నందివాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని నందివాడ,



తుమ్మలపల్లి, వెన్ననపూడి గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే రాము, ఫిషరీస్ పాల్గొని నూతన పద్ధతుల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగిన సభల్లో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడారు.... దేశంలోనే తొలిసారి ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ లో నెక్స్ట్ ఆక్వా శిక్షణకు నందివాడ మండలంలోని అరిపురాల,రామాపురం, పుట్టగుంట,నందివాడ తుమ్మలపల్లి గ్రామాలు తొలి ఫేజ్ లో ఎంపిక అయ్యాయన్నారు.ఈ శిక్షణ ద్వారా రైతాంగానికి గుర్తింపు సర్టిఫికెట్ అందుతుందని తద్వారా ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్ పెరగడమే కాక, అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. హేచరీస్ వద్ద నుండి, మేత కొనుగోలు , సాగు ప్రక్రియలో ప్రతి అంశాన్ని నిపుణులు పర్యవేక్షిస్తారన్నారు. ఈ ప్రాజెక్ట్ లో భాగస్వామ్యమైన వారికి వచ్చే యూనిట్ ఐ.డిల ద్వారా రైతులకు అనేక రాయితీలలో వెసులుబాటు, సులభంగా రుణాలు పొందవచ్చన్నారు. రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా అనేక ప్రాజెక్టులు కూడా మండలానికి వస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.ఈ సమావేశాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యాడ్ చైర్మన్ చాట్రాగడ్డ రవి, సీనియా టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, ఎండిఓ మల్లీశ్వరి, మత్స్య శాఖ ఏడి ప్రసాద్, ఎఫ్డిఓ జయమ్మ, ఆర్ఐ ప్రసాద్, సీఐ సోమేశ్వరరావు, నీటి సంఘాల అధ్యక్షులు యార్లగడ్డ రవి,నంబూరి రాకేష్, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, అందుగుల యేసు పాదం,నందివాడ గ్రామ టిడిపి నాయకులు చిదరబోయిన సీతయ్య, కోనేరు చిట్టిబాబు, నేరుసు నాగరాజు, గండి సత్యనారాయణ,వీర్ల లోకేష్, రావూరి ఏడుకొండలు, అందుగుల ఏసుపాదం ధర్మ పౌలు, అరికెపూడి శ్రీనివాస్,తుమ్మలపల్లి నాయకులు సర్పంచ్ సింగరాల రాధాకృష్ణ, యలమంచిలి సతీష్, సాదం సాంబయ్య,ఏరికిపాటి రాతన ప్రసాద్,గుడపాటి పున్నకేశ్వరరావు, గద్దె సురేష్, మద్దా సత్యానందం, తోట రాజు, కుంపటి దివ్య శంకర్, బండి రాజు, గంట చంద్రరావు వెన్ననపూడి గ్రామ నాయకులు సూరపునేని సురేష్, రావి సాంబశివరావు, నున్న నాగ మునీంద్రరావు, నున్న నాగ మురళి, భాగం గోవర్ధన్ రావు, నరదల పెద్దోడు, పలువురు అధికారులు, పెద్ద సంఖ్యలో ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# రైతన్నలకు మేలు చేసేందుకే...పంచ సూత్రాల అమలు

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నందివాడ మండలంలో 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే రాము



గ్రామాల్లో రైతులతో సమావేశమై...కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పంచ సూత్రాల ప్రయోజనాలు వివరించిన అక్కడే ఎమ్మెల్యే

నందివాడ నవంబర్ 25 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) రాష్ట్రంలోని రైతన్నలకు మేలు చేసి, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలను ప్రవేశపెట్టిందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పంచ సూత్రాలపై గ్రామ గ్రామాన రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా... మీకోసం' కార్యక్రమాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నందివాడ మండలంలో మంగళవారం నిర్వహించారు. మండలంలోని నందివాడ, తుమ్మలపల్లి, వెన్ననపూడి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాము...అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం సీఎం ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు... అనే పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు "రైతన్న సేవలో – మన మంచి ప్రభుత్వం" ప్రచార పత్రికలను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ....వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని గాలికొదిలేసి%ొ% రైతన్నను రోడ్డుపాలు చేసిందన్నారు.వైసీపీ ప్రభుత్వం రైతుకు చేయాల్సిన మేలు చేయకపోగా, వరుస వైఫల్యాలతో వ్యవసాయం నష్టాల్లో కూరుకుపోయేలా చేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని పునర్నిర్మాణ దిశగా తీసుకెళు ్తందన్నారు.వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసి, రైతుకు స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలు అన్నదాతలు అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యాడ్ చైర్మన్ చాట్రాగడ్డ రవి, సీనియా టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, ఎండిఓ మల్లీశ్వరి, నీటి సంఘాల అధ్యక్షులు యార్లగడ్డ రవి,నంబూరి రాకేష్, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, అందుగుల యేసు పాదం,నందివాడ గ్రామ టిడిపి నాయకులులి చిదరబోయిన సీతయ్య, కోనేరు చిట్టిబాబు, నేరుసు నాగరాజు, గండి సత్యనారాయణ,వీర్ల లోకేష్, రావూరి ఏడుకొండలు, అందుగులన ఏసుపాదం,ధర్మం పౌలు, అరికెపూడి శ్రీనివాస్ తుమ్మలపల్లి సర్పంచ్ సింగరాల రాధాకృష్ణ, యలమంచిలి సతీష్, సాదం సాంబయ్య,ఏరికిపాటి రాతన ప్రసాద్,గుడపాటి పున్నకేశ్వరరావు, గద్దె సురేష్, మద్దా సత్యానందం, తోట రాజు, కుంపటి దివ్య శంకర్, బండి రాజు, గంట చంద్రరావు, సూరపునేని సురేష్, రావి సాంబశివరావు, నున్న నాగ మునీంద్రరావు, నున్న నాగ మురళి, భాగం గోవర్ధన్ రావు, నరదల పెద్దోడు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో ఉన్న సాగుకు సంక్షేమమే ఊతం..!

## ఐదేళ్లు అరాచకం రాజ్యమేలింది..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి




మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 25(నేటి శుభోదయ): సంక్షోభంలో ఉన్న సాగుకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే రైతుకు ఊతమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఆంజనేయస్వామి మాన్యంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు





చేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానికంగా ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన వేదికపై రైతన్నా మీకోసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియపరిచే కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి రైతులకు కరపత్రాలు అందించి అవగాహన పరిచారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులు సాంకేతికతను అందిపుచ్చుకున్న నాడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని జోష్యం చెప్పారు. ప్రపంచ విపణిలో ఏ వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్ ఉందో తెలుసుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అప్పుల ఊబిలో ఉన్న రైతును అన్ని విధాలుగా ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు మంత్రి అచ్చెం నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులకు మేలైన విత్తనాలు, ఎరువులను అందించడంతోపాటు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటున్నారని చెప్పారు.

### ఐదేళ్లపాటు అరాచకం రాజ్యమేలుంది..!

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుందని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. ప్రజల హక్కులు కాల రాయపడ్డాయని, అన్ని వర్గాల స్వేచ్ఛను హరించారని వాపోయారు. మరో 10 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉంటే .., దేశంలో ఆంధ్ర రాష్ట్రం నెంబర్ వన్ గా ఉంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

## రిటైర్డ్ ప్రిన్సిపల్ అంబరీష్




మంథని, నవంబర్ -26, నేటిశుభోదయ: నేటి ఆధునిక కాలంలో సాంకేతిక విద్యను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్ అన్నారు మంగళవారం మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దాతలు అందజేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ కళాశాలలోనే ప్రిన్సిపల్ గా పనిచేసి పదవి విరమణ పొందాలని,తాను చిట్టచివరిసారిగా పనిచేసిన కళాశాలకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో దాతలను సంప్రదించగా పది కంప్యూటర్లను అందజేశారన్నారు.వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక రంగంలో దూసుకెళ్లాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ తన గురువైన అంబరీష్ విద్యార్థిలకు ఎంతో ఉపయోగకరమైన కంప్యూటర్లను అందించడంలో కీలక భూమిక పోషించారన్నారు. తమ కళాశాలకు కంప్యూటర్లు అందజేసిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీరామబట్ల అనిరుద్, వ్యాపారవేత్త వడివేల్ సేవాచి, టెక్నికల్ ఇంజనీర్ ప్రశాంత్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నందివాగు ప్రాజెక్ట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న చేప పిల్లలను విడుదల చేసిన

## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు



నవంబర్ 25, 2024వికారాబాద్ జిల్లా. నేటి శుభోదయ వికారాబాద్ : మోమిన్ పేట మండలం నందివాగు ప్రాజెక్ట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న చేప పిల్లలను ఈరోజు విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు. పాల్గొన్న రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మత్స్య సంఘాల సభ్యులు, మత్స్య శాఖ అధికారులు, రైతులు, ప్రజలు. ఈ సందర్భంగా జరిగిన సభలలో సభాపతి ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ. నందివాగు ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల సందర్భంగా మత్స్యకార సోదరులకు నా శు భాకాంక్షలు.. రాష్ట్రంలో మొత్తం 5 లక్షల మత్స్యకార కుటుంబాలు, 6 వేల సొసైటీలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 26,000 చిన్న, పెద్ద చెరువుల్లో నాణ్యమైన చేప పిల్లల విడుదల జరుగుతున్నది. ఈ సంవత్సరం 26 వేల చెరువుల్లో 123 కోట్లతో 84 కోట్ల చేప పిల్లలు మరియు 10 కోట్ల రొయ్య పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నారు. గత ప్రభుత్వంలో చేప పిల్లల విడుదల అనేది పెద్ద కుంభకోణంగా ఉండేది. కానీ ఇప్పుడు మన ప్రభుత్వంలో పారదర్శకంగా ఉండే విదంగా ఈసారి చేప సైజు, రకం, ఎన్ని చేప పిల్లలు అని చెరువుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసి,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య శాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. మత్స్యకార వర్గానికి చెందిన వాకిటి శ్రీవారి గారికి మంత్రి పదవి ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులను గౌరవించింది. కోట్ పల్లి ప్రాజెక్టు అభివృద్ధి కోసం 90 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి, టెండర్ పూర్తయింది, పనులు జరుగుతున్నాయి. చెరువులు, ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం ద్వారా రైతుల పొలాలకు మంచిగా సాగునీరు అందుతుంది, చేపల పెంపకంతో మత్స్యకారులకు మంచిగా లాభాలు వస్తాయి, హైదరాబాద్ కు దగ్గరగా ఉండడంతో టూరిస్టులు వస్తారు, టూరిజం అభివృద్ధి చెంది లోకల్ వాళ్ళకు మేలు జరుగుతుంది. అవసరమైన చోట మత్స్యకార భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తాను. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేసుకోవాలి.



# ఇందిరమ్మ ఇంటి దర్వాజా కి శంకుస్థాపన చేసిన వడ్డెబోయిన



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల కాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం తక్కువ ఉన్నవారికి మా డివిజన్ తో పాటు తెలంగాణ రాష్ట్రం మొత్తం ఇళ్ల సమస్య గురించి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ కి విన్నవించగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర మంత్రుల సహకారంతో జి o1 క్రింద ఇందిరమ్మ ఇళ్ల మంజూరి లో భాగంగా మా యొక్క డివిజన్ లోని లబ్దిదారుల ఇంటి దర్వాజా కి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహరావు 25 వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ శంకుస్థాపన చేసింది . ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ మా డివిజన్ తో పాటు ఖమ్మం నగర ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోడానికి అవకాశం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వర్గానికి తుమ్మల యుగంధర్ కి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులు సంతోషంగా ఆనందంతో ఇల్లు నిర్మించుకోవడం ఈ జటిలమైన సమస్యను పరిష్కరించినందుకు తుమ్మల యుగంధర్ కి వడ్డెబోయిన నరసింహ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, చింతల వీరభద్రం, ఎస్ కే ఖాజా, అనిశెట్టి గిరి, జానీ, కందికొండ శ్రీను, డివిజన్ ప్రముఖులు గోనే రమాదేవి, చింతల వీరమ్మ, ఫర్జానా, షమీమ్, నుస్రత్, యాకుబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయను: జగ్గారెడ్డి

వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయను: జగ్గారెడ్డి




నవంబర్ 25, 2025, నేటి శుభోదయ : తెలంగాణ : తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన ప్రకటన చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయను అని స్పష్టం చేశారు. ఆయన భార్య నిర్మలను బరిలోకి దింపుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి వచ్చి మాట్లాడినా తన నిర్ణయంలో మార్పు ఉండదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ కి వినతి పత్రం



వికారాబాద్ నేటి శుభోదయ వికారాబాద్ (25 నవంబర్): వికారాబాద్ జిల్లా : నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా జిల్లాలో ప్రతి పాఠశాల, కళాశాలలో, విద్యార్థుల తో రాజ్యాంగ పిటిక ను చదివించాలని, రాజ్యాంగం గురించి పిల్లలకు బోధించే విదంగా చూడాలని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో పాటించాలని, అలాగే రేపు జరగబోయే రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవాల కమిటీ సభ్యులు మరియు వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణ సొమ్ము జమ

### ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ

### మధిర నియోజకవర్గం లోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్



దురిశెట్టి తెలిపారు. మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782



మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీకి ఏర్పాటు చేశామని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మధిర







నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు,మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి తోర్మామిడి బస్సు ప్రారంభం అవుతుందంటూ ఆర్టీసీ డిపో మేనేజర్ హామీ..

## వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ మరియు ఆర్ అండ్ బి అధికారులను కలిసిన మోత్కుపల్లి గ్రామం నాయకులు..



నేటి శుభోదయ వికారాబాద్ 25 నవంబర్ : వికారాబాద్ నుండి మోత్కుపల్లి మీదగా బంట్వారం నుండి తోర్మామిడి వెళ్లే బస్సు గత రెండు నెలలుగా రావడం లేదు. దాంతో ఈ రూట్లో వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది దృష్టిలో పెట్టుకొని వెంటనే తోర్ మామిడి బస్సును పునః ప్రారంభించాలని కోట్ పల్లి మండలం, మోత్కుపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఈరోజు వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ తో పాటు ఆర్ అండ్ బి అధికారులను కలవడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ డిపో మేనేజర్ రేపటి నుంచి తోర్ మామిడి బస్సులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే తెలంగాణ శాసన సభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు ఈ రూట్ లో ఉన్న రోడ్డు మరమ్మతు పనులు కూడా వెంటనే ప్రారంభించి గుంతల రోడ్డు సమస్యలను పరిష్కరిస్తామని ఆర్ అండ్ బి అధికారులు అన్నారు. అలాగే ఈ రోడ్డు ఇప్పటికే మంజూరు అయిందని త్వరలోనే పనులు కూడా మొదలవుతాయని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూడిద గణేష్

మంథని, నవంబర్-26, నేటిశుభోదయ: మంథని మునిసిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు సీఐ టీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ.... కార్మికులకు ఉరి తాళ్లుగా మారిన 4 లేబర్ కోడ్స్ అమలుకై బిజెపి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని ఈ నోటిఫికేషన్ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం మున్సిపల్ కార్మికులందరినీ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మంథని మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులను కాంటాక్ట్ పద్ధతిలో విలీనం చేయాలి. ఈ మధ్యకాలంలో తీసుకున్న కార్మికులను కాంట్రాక్టు లోకి మార్చాలని మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సబ్బులు,నూనెలు, చెప్పులు ,బట్టల కుట్టుకూలీ డబ్బులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య,రాజయ్య, జంపయ్య, రాజేష్,భాగ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.






# చేవెళ్ల నియోజవర్గం నవాబుపేట మండలం ఆర్కతల గ్రామం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



నేటి శుభోదయ వికారాబాద్ : ఈరోజు ఆర్కతల గ్రామంలో ఇందిరమ్మ చీరలు డ్వాక్రా గ్రూపు మహిళలకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డే రాములు ఎంపిటిసి తలారి యాదయ్య మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డి మాజీ సర్పంచ్ మద్దికుంట రాములు నవాబుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగపురం వెంకటరెడ్డి పులమద్ది రాములు మాజీ వార్డ్ మెంబర్ నాగిరెడ్డిపల్లి భాగయ్య మద్దికుంట వెంకటయ్య కొత్తగుళ్ల మల్లయ్య తలారి దేవయ్య సించటి నర్సింలు వడ్ల కాలప్ప డ్వాక్రా మహిళా శోభారాణి సి సి మమత గ్రామ అధ్యక్షురాలు మంజుల వివో నాగమణి కార్యదర్శి వసుంధర కోశాధికారి ఆధ్వర్యంలో చీరలు ఇవ్వడం జరిగింది

# గిరిజన సంక్షేమ సంఘం డైరెక్టర్ ఇచ్చిన ఆదేశాలు ఉపసంహరించాలి-యు. టి. ఎఫ్



కూనవరం: నవంబర్ 25: మండల కేంద్రంలోని జిపిఎస్. టేకులబోరులో యు. టి. ఎఫ్. కూనవరం మండల శాఖ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం అనిగె. నాగేశ్వరావు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన యు. టి. ఎఫ్. జిల్లా కార్యదర్శి సోడె. నాగేశ్వరావు మాట్లాడుతూ ది. 18 నవంబర్ 2025లో గిరిజన సంక్షేమ సంఘం డైరెక్టర్ గారు పెట్టిన వెబెక్స్ మీటింగ్ లో ఉపాధ్యాయులను నైట్ వాచ్ మెన్ లుగా, నిజాయితీ లేని వారిగా చిత్రికరిస్తూ రాత్రి 9 గంటలు నుండి 12 గంటలు వరకు డ్యూటీ లు చేయాలనీ, అలాగే ఉదయం 6 గంటలకు తప్పనిసరిగా ఫోటోలు తీసి అప్ లోడ్ చేయాలనీ ఆదేశించారనీ, అలాగే మూడవ వంతు ఉపాధ్యాయులు రాత్రి పూట బస చేయాలనీ ఆదేశించడమే కాకుండా విద్యార్థుల ఆరోగ్యానికి సైతం ఉపాధ్యాయులనే ఏక పక్షంగా బాధ్యుల్నీ చేయడాన్ని యుటిఎఫ్. తీవ్రంగా ఖండించడం జరిగిందని, అలాగే గిరిజన సంక్షేమ సంఘం డైరెక్టర్ ఇచ్చిన ఆదేశాలు వెంటనే ఉపసంహరించాలి యు. టిఎఫ్. డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యు. టి. ఎఫ్. మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు, చందు శ్రీనివాస్, నాగేశ్వరావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లాకు నిధులు మళ్లింపు అని పేరు

## ఒకే నియోజకవర్గానికి సుమారు 1000 కోట్లకు పైగా స్వాహా



నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ ( 25 నవంబర్): జిల్లా పేరు వాడుకొని ఒకే నియోజకవర్గానికి పోవడం ఏంటి? వికారాబాద్ జిల్లా కేంద్రంలో కనీస వసతులు లేని కళాశాలను అభివృద్ధి చేరింది వికారాబాద్ జిల్లా కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను అప్పటి మా టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది కనీసం డిగ్రీ కళాశాల భవనాన్ని నిర్మించర పేరుకే వేల కోట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు తూటాలు ఏడ ఏసిన గొంగడి ఆడే ఉందంటూ టిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశంలో వెల్లడి ఒక్క అభివృద్ధి పని చేయని స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు. వికారాబాద్ మీడియా సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ బిజెపి రెండు పార్టీలు ఒకటే కమిషన్ ఇస్తేనే కాంగ్రెస్ లో అభివృద్ధి పనులు జరుగుతాయి. కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓన్లీ కొడంగల్ కే ముఖ్యమంత్రి నా. వికారాబాద్ అభివృద్ధి కు వచ్చిన నిధులు అన్ని కొడంగల్ కి పోతున్నాయి. రెండు సంవత్సరాలలో గౌరవ స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు వికారాబాద్ కు ఏం చేశారో చెప్పాలి.

# గూగులోత్ జయరాం కి ఘన నివాళి

## జయరాం కుటుంబ సభ్యులు పరామర్శించిన మాజీ జడ్పీటిసి బానోతు కొండ



**బోనకల్(నేటి శుభోదయ):** బోనకల్ మండల కేంద్రంలోని వాటర్ ట్యాంక్ దగ్గర గల గిరిజన కాలనీలో గుగులోతు జయరాం (90) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బోనకల్ మండలం మాజీ జడ్పీటిసి బానోతు కొండ జయరాం పార్థివ దేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళు లర్పించిన వారిలో.. తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి సత్యనారాయణ, సిపిఎం పార్టీ నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గుగులోతు నాగేశ్వరావు, శ్రీనివాస రాథోడ్, బానోతు రాజు నాయక్, గుగులోతు శంకర్, లావుడియా గోపి , గుగులోతు నరసింహారావు తదితరులు ఉన్నారు.



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కోసం ముమ్మర ఏర్పాట్లు



నేటి శుభోదయ ప్రతినిధి (25నవంబర్): డిసెంబర్ 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కోసం ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. వివి ధ రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరవుతున్న ఈ అంతర్జాతీయ సదస్సుపై ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే ఈ సదస్సుతో పాటు రాష్ట్రానికి అత్యంత కీలకమైన దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ విడుదల చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు ఈ అంశాలపై వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ రోజు నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఈ అంశాలపై వరుస సమావేశాలను నిర్వహిస్తూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ, 2047 నాటికి తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించిన తెలంగాణ రైజింగ్ దార్శనిక పత్రంపై తుదిమెరుగులు దిద్దనున్నారు. ఈ వరుస సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో పాటు అంశాల వారిగా జరిగే సమీక్షల్లో సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొంటారు.

నవంబర్ 25 : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ నవంబర్ 26 : లాజిస్టిక్స్, సమ్మిట్ ఏర్పాట్లు

నవంబర్ 27 : మౌలిక వసతులు, అభివృద్ధి (పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, రవాణా, రోడ్లు – భవనాలు, ఆర్థిక, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, మున్సిపల్ వ్యవహారాలు)

నవంబర్ 28 : విద్య, యువజన సంక్షేమం, (క్రీడలు, నైపుణ్యత, టూరిజం, దేవాదాయ శాఖ)

నవంబర్ 29 : వ్యవసాయం, అనుబంధ విభాగాలు, సంక్షేమం (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ)

నవంబర్ 30 : ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం

## ఈ-శ్రమ్ పోర్టల్ లో నిర్మాణ కార్మికులు పేరు నమోదు చేసుకోవాలి

### కార్మిక సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సుల పోస్టర్ ఆవిష్కరించిన ఏఎల్ఓ డి.రవీందర్



మంథని, నవంబర్-26, నేటిశుభోదయ: భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల కోసం జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఈనెల 24 నుండి డిసెంబర్ 3 వరకు పది రోజులపాటు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయనున్నట్లు మంథని సహాయ కార్మిక అధికారి డి.రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సులలో భవన, ఇతర నిర్మాణ కార్మికుల రిజిస్ట్రే షన్, రెన్యువల్, ఫిర్యాదుల స్వీకరణను చేపట్టడం జరుగుతుందని, మంథని పరిధి లోని భవన, ఇతర నిర్మాణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సుల వివరాల కోసం మంథని- 9492555248 సంప్రదించి సదస్సులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్ వద్ద షాపుల సమస్యపై వ్యాపారులకు మాజీ ఎమ్మెల్సీ భరోసా



బాపట్ల ప్రతినిధి నవంబర్ 25 (నేటి శుభోదయ):: బాపట్ల: సూర్యలంక సముద్రతీరం వద్ద దుకాణాల తొలగింపుతో జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్న స్థానిక వ్యాపారులకు భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అండగా నిలిచారు. తమ సమస్యను విన్నవించుకోవడానికి ఆయన వద్దకు వచ్చిన వ్యాపారులతో "మీరు నా వద్దకు రావద్దు, నేనే మీ సమస్య ఉన్న చోటికి వస్తాను" అని హామీ ఇచ్చారు. సూర్యలంక బీచ్‌లో షాపులను తొలగించే ముందు ప్రత్యామ్నాయంగా తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసి తమ జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుతూ సూర్యలంకకు చెందిన కొందరు వ్యాపారులు అన్నం సతీష్ ప్రభాకర్ కి వినతి పత్రం ఇవ్వడానికి ఆయన నివాసానికి వచ్చారు. అయితే, ఆయన అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా సంప్రదించారు. వ్యాపారుల సమస్యలను సావధానంగా విన్న సతీష్ ప్రభాకర్ , వారి ఆందోళనను అర్థం చేసుకున్నారు. "మీరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. నాకోసం వేచి చూడొద్దు. సమస్య ఎక్కడ ఉంటే నేను అక్కడికే వస్తాను" అని వారికి భరోసా ఇచ్చారు. ఈ సమస్యపై బుధవారం ఉదయం 9 గంటలకు తానే స్వయంగా సూర్యలంకకు వచ్చి, వ్యాపారులతో నేరుగా మాట్లాడి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్సీ స్పందనతో సూర్యలంక వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.

## పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

### - విధుల్లో అలసత్వం వద్దు
### వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ (25నవంబర్): వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ , స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి



నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ ఏవీ పెండింగ్ లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు గాని, శాఖాపరమైన సమస్యలు గాని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు.అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపినారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ చేయూత ఇస్తుంది

### మహిళల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం
### సంక్షేమ పథకాలు ఇస్తూ ముందుకు సాగుతుంది

వైరా నవంబర్ 25 నేటి శుభోదయం : ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైరా నియోజకవర్గ పరిధిలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు లివడ్డే లేని రుణాలు 3,73,00,000/- (మూడు కోట్ల డెబ్బయి మూడు లక్షల రూపాయలు) వైరా క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మంగళవారం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతుల



మీదుగా మహిళా సంఘాలకు అందించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వర్లుగా చేయాలనే ఉద్దేశంతో వారి అభివృద్ధికి ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వడ్డీ లేని రుణాలు కూడా అందిస్తూ వారికి చేయూతనిస్తూ అనేక వ్యాపారాల కార్పొరేట్ వ్యాపారల వారిని భాగస్వాములకు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రివర్యుల నాయకత్వంలో ముందుకు సాగుతున్నాను సందర్భంగా తెలియజేస్తున్నాను... అదేవిధంగా రాష్ట్రంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,



500 కే గ్యాస్, రాష్ట్రంలో అనేక వ్యాపారాల మహిళా భాగస్వామ్యంతో వ్యాపారాలను నిర్వహించే విధంగా వడ్డీ లేని రుణాలను అందించడం, అదే కాకుండా ఇంకా అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అదేవిధంగా ఈ రాష్ట్ర అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తూ ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమం ఈ



రెండిటిని ముందంజలో నడిపించుకుంటూ నష్టపోవడం ముందుకు పోతుందని ఈ ప్రభుత్వాన్ని మీరందరూ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చెంద విధంగా తయారు చేస్తామని ఈ సభ ముఖంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు , అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వైరా నియోజకవర్గ ఐదు మండలాల ఏపిఎంలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఎన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చ



వెంకటేశ్వరరావు (బుజ్జి), దాసరి దానియేలు, కట్ల సంతోష్, శ్రీరామనేని భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పమ్మి అశోక్, యమసాని వెంకటేశ్వరావు, మోత్కూరి వెంకటేశ్వరావు, బొజ్జ రెడ్డి, చింతనిప్పు శ్రీను, శీలం చంద్రశేఖర్ రెడ్డి, షేక్ మౌలాలి, షేక్ సైదా, పొట్టపల్లి శ్రీను, కోసూరి వెంకటరమణ, తుమ్మల సత్యం, గుత్తా రామారావు, నార్సనేని అశోక్, మంచాల జయరాజు, గుత్తా కళావతి, షేక్ మాస్తాన్, గొల్లపూడి కృష్ణారావు, నాగబోయిన కృష్ణ, శీలం సురేందర్ రెడ్డి, గోను రాధాకృష్ణ, జవ్వాజి నాగరాజు, గుజ్జర్లపూడి చార్లెస్, అయిలూరి కోటా రెడ్డి, పుల్లం రాజు, షేక్ అల్లిసాహెబ్, యరమాల కృష్ణ రెడ్డి, కారుమంచి లచ్చులు, వున్నావరపు కొండలు, సూర్యదేవర శ్రీధర్, కొల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు....

## 'రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం.. ప్రతి రైతును ఆదుకుంటాం..'

### రైతు సేవా కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం.. ప్రతి రైతును ఆదుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం రాజానగరం



మండలం సంపత్ నగరం గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమమే ప్రధాన అధ్యయంగా కూటమి ప్రభుత్వం అనేక పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు



అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో రైతులను దారుణంగా వంచించారన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిలను రైతులకు జమ చేయడం జరిగింద తెలిపారు.వ్యవసాయాన్ని పండగ చేసే విధంగా రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలు ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామని, రైతుల



పండించిన ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు కొనేలా మంత్రి నాదెండ్ల మనోహర్ చేస్తున్న కృషి అభినందనీయం ఎమ్మెల్యే బత్తుల పేర్కొన్నారు. రైతుల పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు, ధాన్యం నింపేందుకు అవసరమైన గోనే సంచులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామని ఎమ్మెల్యే బలరామకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాసేన కోసం నావంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకట లక్ష్మి, రాజమహేంద్రవరం 'రుడా' చైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి, ఏ.ఎం.సి. చైర్మన్ తనకాల వెంకట రమణమ్మ నాగేశ్వరరావు, టిడిపి యువ నేత పెందుర్తి అభిరామ్, వైస్ చైర్మన్ ముక్కా దేవి రాంబాబు, రాజమండ్రి సిటీ జనసేన అధ్యక్షులు వై శ్రీను, ప్రభుత్వ అధికారులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఏఈ రామారావు కు ఏడీ గా పదోన్నతి



నేలకొండపల్లి, నేటి శుభోదయ : స్థానిక విద్యుత్ శాఖ ఏఈ గా పని చేస్తున్న కె.రామారావు కు పదోన్నతి లభించింది. ఇల్లందు ఏడీ (ఆపరేషన్) గా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు మంగళవారం నేలకొండపల్లి ఏఈ నుంచి రిలీవ్ అయ్యారు. నేలకొండపల్లి ఏఈగా మండల ప్రజలతో ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందారు. జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ చూపి ఉత్తమ అధికారిగా అవార్డు ను అందుకున్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర ను వేసుకున్నారు. పదోన్నతి పై బదిలీ వెళ్తున్న రామారావు ను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మండల కేంద్రాలకు చేరిన బ్యాలెట్ బాక్సు



నేలకొండపల్లి, నేటి శుభోదయ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తు గా బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేశారు. జిల్లా కేంద్రం నుంచి మండలం లోని కొత్తకొత్తూరు కేంద్రం కు మంగళవారం చేరాయి. మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 300 వార్డులకు గాను 360 బాక్స్ లను జిల్లా కేంద్రం నుంచి కొత్తకొత్తూరు లోని డిస్ట్రిబ్యూషన్ మరియు రిస్పెషన్ కేంద్రంలో భద్రపరిచారు. వీటిని నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ నేతృత్వంలో బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. ఎన్నికల కు సంబంధించిన బాక్సు ఈ కేంద్రం నుంచి తీసుకెళ్లి తిరిగి కౌంటింగ్ పూర్తి కాగానే ఇదే కేంద్రం లో సంబంధిత రిటర్నింగ్. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అప్పచెప్పాల్సి ఉంది. అందుకు తగిన -ఏర్పాట్లు ను పరిశీలించారు.

## ఎన్నికల ఏర్పాట్లు శర వేగంగా పూర్తి చేయాలి

### ఎన్నికల విధులకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలి.
### జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ



నేలకొండపల్లి, నేటి శుభోదయ : ఎన్నికల ఏర్పాట్లు ను జిల్లా లో శర వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్. పి.శ్రీజ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పై అధికారుల తో మంగళవారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, సౌకర్యాలు తదితర అంశాల పై సమీక్షించారు. పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.... స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు ను పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఓటర్ల కు ఎలాంటి అసౌకర్యం . కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.పోలింగ్ కేంద్రాలకు పంపించే వాహనాలను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది ఎన్నికలకు అప్రమతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ. మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చింతల తండాలో "రైతన్నా మీ కోసం"..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 25(నేటి శుభోదయ): రైతును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మాచర్ల మండలం, చింతలతండాలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. బుధవారం ఉదయం 9 గంటలకు గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి నూతన ప్రతిష్ట మహోత్సవములో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిననంతరం రైతన్నా మీ కోసం కార్యక్రమం ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు

### పెద్దపల్లి డిఆర్డిఓ కాళిందని



మంథని / పెద్దపల్లి, నవంబర్-25, నేటిశుభోదయ: 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ (యువతి)కు ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం అందించడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పెద్దపల్లి డిఆర్డిఓ కాళిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మహిళ సంఘాల సభ్యులు 1,15,000 మంది ఉన్నారని, వారితో పాటు మిగిలిన మహిళలకు కలిపి ఇప్పటివరకు లక్షా 36 వేల ఇందిరమ్మ చీరలు జిల్లాకు రావడం జరిగిందని, వాటిని ఇప్పటికే ఐకెపి సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇంకా ఎవరికైనా ఇందిరమ్మ చీరలు తక్కువ పడితే తెప్పిచ్చి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీకి ఇవ్వడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ వస్తే ఎలక్షన్ కోడ్ అనంతరం ఇవ్వడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.

## మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.
### ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం.
### మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 25: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో మంగళవారం ఇంద్రమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిమంకాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాణ్యతలేని చీరల పంపిణీ చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం చక్కని చీరలు అందజేస్తున్నాము అన్నారు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అర్హులైన వారికి రేషన్ కార్డులు పింఛన్లు ఇల్లులేని నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు వంటి అనేక పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి శేఖర్ రెడ్డి, పట్నం శివశంకర్, గట్టు జంగయ్య, పట్నం మంగ, ఆర్క సురేష్, పొగాకు బిక్షపతి, కొట్టమల్ల మల్లయ్య, ఇక్కే మహేందర్, గుంటి మహేందర్, లింగం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల యాదగిరి, గ్రూప్ ఇన్చార్జులు కొట్టముల శ్రీనివాస్, కొట్టముల రమాదేవి, దుంపల లత తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

### కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



కేశంపేట (ప్రతినిధి నేటి శుభోదయ): తెలంగాణ ఆడపడుచులను తోబుట్టువులు గా భావించి వారికీ ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. వారి స్వగ్రామం మరియు కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ పెద్దలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు, పేద మహిళల అభ్యున్నతికి, మహిళల ఎదుగుదలను ఆకాంక్షిస్తూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, నిరంతరం మహిళల అభివృద్ధిని కోరుకుంటుందని, కోటి మంది మహిళలను లక్షధికారులను చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారలు అందిస్తుందని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు....

## కాలవలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



ఏన్కూర్, నవంబర్ 25, (నేటి శుభోదయం):: సాగర్ కాలవలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ నారబోయిన సంధ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి బత్తుల దుర్గాప్రసాద్(28)గ్రామ సమీపంలోని సాగర్ కాలువలో పడి గల్లంతయ్యాడు. తన అన్నయ్య బత్తుల ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సంధ్య కేసు నమోదు చేశారు. దుర్గాప్రసాద్ ను గాలించేందుకు పోలీస్ సిబ్బంది, రెస్క్యూ టీం గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని రాజలింగాల గ్రామ సమీపంలో అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించి పోస్టుమార్టం నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## గూడూరులో ఇందిరా మహిళా చీరల పంపిణీ

### డ్వాక్రా భవనం శంకుస్థాపన

### కోత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగోళ్ళ హరినాథ్ రెడ్డి..

### గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

### మాజీ ఉప సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 25: కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. కొత్తూరు మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి హరినాథ్ రెడ్డి గారు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు.



మహిళా మణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. గత ప్రభుత్వ హయాంలో నాసి రకమైన చీరలు పంపిణీ చేశారు.. కానీ ప్రజా ప్రభుత్వంలో నాణ్యమైన చీరలు ఇందిరా శక్తి పేరిట మహిళా లోకానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ఒక పెద్దన్న లాగా నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నారు.. మరియు డ్వాక్రా భవనం శంకుస్థాపన చేయడం ద్వారా మహిళలు అందరి తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రివర్గానికి మరియు ప్రజల మెచ్చిన ప్రజానాయకుడు ప్రభుత్వ రంగల సంస్థల చైర్మన్ షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మహిళా పొదుపు సంఘాల గ్రామ అధ్యక్షురాలు గట్టు అనురాధ వడ్ల సరిత మరియు కాంగ్రెస్ పార్టీ గూడూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్వకోల్ సిద్దు గౌడ్, చేగుర్ బ్యాంక్ పిఎసిస్ వైస్ చైర్మన్ పద్మారావు, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసారం రాజు, ఉపాధ్యక్షుడు మోడీ శేఖర్, నాయకులు మైలారం సంజీవ, గట్టు చంద్రయ్య, మైలారం పెద్ద యాదయ్య , గుండు కుమార్, దయాకర్, మొగులపల్లి మధుసూదన్ రెడ్డి ,మల్లేష్, మైలారం విశాల్ ,లక్ష్మయ్య ,బెస్త కృష్ణ ,కుమ్మరి యాదయ్య, వడ్ల గోపాల్, సలీం పాషా, రాఘవేందర్ గౌడ్, నరసింహ, సంపత్ మరియు మహిళా పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాల ఆవరణలో మార్చురీ గది తోలగింపు



(నేటి శుభోదయ) చింతూరు డివిజన్ నవంబర్ 25.: మండలంలోని ఎర్రంపేట గ్రామ చివరన నూతనంగా నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ముందునుండి నిర్మించబడిన మార్చురీ శవపంచనామా రూమ్ ఉండడం తో విద్యార్థులు భయపడుతున్నారని ఆ రూమ్ ను తొలగించాలని అధికారులు స్థానిక జె. కె. సి. ట్రస్ట్ చైర్మన్,చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మొహ్మద్ జమాల్ ఖాన్ ను కోరగా అయన సాను కూలంగా స్పందించి నారు. మంగళవారం నాడు నేరుగా అధికారులను కలిసి శవ పంచానా మ గదిని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటి రెడ్డి ని కలిసి పంచాణామ గది నిర్మించేందుకు ఆసుపత్రి ఆవరణలో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న శవ పంచనామా గది ని తొలగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె. రత్నమణిక్యం. సల్మాన్ రాజు, పాల్గొన్నారు.

# ‘గ్రామ పంచాయతీ’ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 25 (నేటి శుభోదయ): గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి మంగళవారం డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు,ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ,నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని,ఎలాంటి వివాదాలు,తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు,సిబ్బంది క్రియాశీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని,పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు ,పోస్టర్లను,ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు.ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని,ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు.నిఘా బృందాలను నియమించి,పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని,మద్యం,డబ్బు పంపకాలు,ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు.ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని,ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు.బ్యాలెట్ బాక్సులు,ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు,టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.సర్పంచ్,వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని,తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.నామినేషన్ల స్వీకరణ,స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్,కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ,నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై,నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,బోధన్,ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,నోడల్ అధికారులు,డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు. ఇదిలాఉండగా,వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడానికి ముందు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బోధన్ ఎంపిడిఓ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధతను క్షేత్రస్థాయిలో పరిశీలించి,ఎంపిడిఓ కిషోర్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# జెపి దర్గాలో శాంతి సమావేశం ఏర్పాటు చేసిన పోలీసులు

- జేపీ దర్గా నిలయం సమస్యల వలయం
- జేపీ దర్గాలో నెలకొన్న సమస్యలపై పలు సలహాలు సూచనలు చేసిన శాంతి కమిటీ సభ్యులు
- వందల ఏళ్ల చరిత్ర ఉన్న పవిత్ర స్థలం ఎందుకు అభివృద్ధికి నోచుకోవడం లేదు
- కోట్ల రూపాయల ఆదాయం ఉన్న దర్గాకు పైసా ఖర్చు పెట్టడం లేదు
- దర్గాలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది
- జేపీ దర్గాలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి- గ్రామస్తుల వినతి
- టిప్పర్లు ఓవర్ లోడ్ వేసుకొని అతివేగంగా నడుపుతున్నారు
- వేగాన్ని నియంత్రించడానికి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి
- దర్గాలో గంజాయి నియంత్రణపై పోలీసులు దృష్టి సారించాలి - గ్రామస్తులు
- దర్గా అభివృద్ధితోపాటు సమస్యల పరిష్కారానికి స్థానికుల సహకారం ఎంతో అవసరం- సీఐ నరసయ్య
- జేపీ దర్గా సమస్యలపై సానుకూలంగా స్పందించిన శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ కొత్తూరు సిఐ నర్సయ్య






షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 25 కొత్తూరు: జహంగీర్ పేట్ దర్గా ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కొత్తూరు సీఐ నర్సయ్య ఆధ్వర్యంలో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అయితే వందల ఏండ్ల చరిత్ర ...మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన జహంగీర్ పీర్ దర్గాను . తెలంగాణ ప్రజలే కాక పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున వేలకొద్ది భక్తులు దర్గాకు వచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన దర్గాగా.. మత సామరస్యానికి చిహ్నంగా రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇన్ములనర్వ గ్రామం పరిధిలో ఉన్న జేపీ దర్గాను చెప్పుకుంటారు. రాష్ట్ర రాజదానికి అతి సమీపంలో ఉన్న ఈ దర్గా ముస్లింల పవిత్రస్థలమైనప్పటికీ హిందువులే అధిక సంఖ్యలో దర్శించుకుంటారు. అందుకేమో ఈ దర్గాను మతసామరస్యానికి ప్రతీకగా భావిస్తారు. జనవరి వచ్చిందంటే చాలు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట వ్యాప్తంగా ఉన్న ముస్లింలు హజ్రత్ జహంగీర్‌పీర్ (జేపీ) దర్గాలో ఉర్సు ఎప్పుడా అని ఎదురుచూస్తుంటారు. ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం గ్రామస్తులు మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం ఆనవాయితీ ఈ శాంతి సమావేశంలో పలువురు గ్రామస్తులు స్థానిక నేతలు పాల్గొని సలహాలు సూచనలు చేశారు. ముఖ్యంగా దర్గాలో నెలకొన్న పలు సమస్యలపై కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. కోట్ల రూపాయల ఆదాయం ఉన్న దర్గా మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దర్గాలో డ్రైనేజీ వ్యవస్థ గోరంగా ఉందని భారీ వర్షం పడినప్పుడు దర్గా మొత్తం జలమయమై భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే దర్గా ను దర్శించడానికి వచ్చిన భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని మహిళలు చిన్నారులు స్నానాలు చేసి బట్టలు మార్చుకోవడానికి కూడా కనీసం స్నానాల గదులు లేకపోవడం శోచనీయమని అన్నారు. మంచినీటి వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉందని అన్నారు దర్గాలో రోడ్లు సరిగా లేకపోవడం వల్ల భారీ వాహనాలు దర్గా ముందు నుంచే వెళ్తాయని ముఖ్యంగా టిప్పర్లు ఓవర్ లోడ్ తో అతివేగంగా వెళ్లడం వల్ల పలు ప్రమాదాలు సంభవించి ద్విచక్ర వాహనదారులు చనిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల భారీ వాహనాలు అతివేగంగా నడుపుతున్నారని ఈ ప్రమాదాలను నియంత్రించాలంటే అలాగే దర్గాలో శాంతి భద్రతలపై దృష్టి సాధించాలంటే ఇక్కడ పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. దర్గాలో విచ్చలవిడిగా మందు అమ్మకాలు జరుగుతున్నాయని అలాగే గంజాయి నియంత్రణ పై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆగీరు రవికుమార్, లంబాడి హక్కుల పోరాట సమితి రాజేష్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు రవికుమార్ ముదిరాజ్, రవి నాయక్, మహమ్మద్ జిలాని మరియు స్థానిక నేతలతో పాటు గ్రామస్తులు పలువురు మత పెద్దలు పాల్గొన్నారు

### జెపి దర్గా శాంతి సమావేశంలో శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ

దర్గా లో ఉన్న సమస్యల పరిష్కారానికి స్థానికులు మరియు గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ అన్నారు సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేయాలని సమస్యను ముందుగా గుర్తిస్తే దానికి పోలీసులు ఎలాంటి పరిష్కారం చూయించాలి అనేది ఆలోచిస్తాం ఎందుకంటే సమస్య మీ దగ్గరే ఉంది పరిష్కారం కూడా మీ దగ్గరే ఉంది అని అన్నారు. అవసరం ఉంటేనే డయల్ 100 కు ఫోన్ చేయాలి కొంతమంది ఆకతాయిలు అవసరం ఉన్నా లేకపోయినా ఫోన్ చేస్తున్నారు. దానివల్ల అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి న్యాయం జరగడంలేదని అన్నారు. శాంతి సమావేశంలో లేవనెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సత్యశిల్లారెడ్డి,గోపాలకృష్ణ, నాయకులు రవి గుప్తా,రషీద్ ఖాన్, గోపాల్ నాయక్,కాజా,లింగం నాయక్, తదితరులు పాల్గొన్నారు

# బి సి ఐక్య వేదిక కే.పి. హెచ్.బి అధ్యక్ష, కార్యదర్శుల నియామకం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : 2026, 2027కు గా ను తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక కార్యవర్గ నియామాకం విస్తరణలో భాగంగా కే పీ హెచ్ బి కాలనీ తాతి వెంకటయ్య , వెంకటసుబ్బయ్య లను అధ్యక్ష కార్యదర్శులుగా నియమించి నియమాక పత్రం లను అందజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. 2026, 2027 కుగాను కార్యవర్గ నిర్మాణ కార్యక్రమంలో పైన తెలిపిన వెంకటయ్య ని వెంకటసుబ్బయ్య ని కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా నియమించి నియామక పత్రంలను ఇవ్వడం జరిగింది ముఖ్యంగా బీసీ ఉద్యమ ప్రస్థానంలోఉపాధ్యక్షులు, మొత్తం కార్యవర్గా న్ని నియమించుకొని బీసీలకు బహుజనులకు రాజ్యాధికారం వచ్చేవరకు అందరితోపాటు పోరాటం ఉద్యమంలో పాల్గొనాలని కార్యవర్గానికి ప్రతి దాంట్లో సహకరించాలని సూచించడం జరిగింది అధ్యక్ష కార్యదర్శుల నియమాకం రెండు సంవత్సరంల పాటు ఉంటుంది బీసీలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని సేవ చేస్తూ సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యులై అందరితో కలిసి పని చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ సెక్రెటరీ బట్టు రాజు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గిరి చారి వెంకటయ్య వెంకటయ్య వెంకటసుబ్బయ్య పాల్గొన్న నియామక పత్రాలు అందజేయడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్ అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు కార్యవర్గాలను నియమించుకొని సామాజిక న్యాయం విద్యా వైద్యం అన్నింట మనం ఎంతో మనకంత మన ఓటు మనమేసుకుని రాజ్యాధికారం సాధిద్దామని అన్ని సమస్యలను పరిష్కరించుకుందామని పేదరిక నిర్మూలన సామాజిక న్యాయమే ముఖ్యఘట్టమని ప్రసంగించడం జరిగింది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## పోలవరం జిల్లా ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేసిన తె దే పా నాయకులు



(నేటి శుభోదయ)చింతూరు డివిజన్ నవంబర్ 25.: చింతూరు టీడీపీ కార్యాలయం లో అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇల్లా చిన్నారెడ్డి మాట్లాడుతూ అత్యధిక గిరిజన జనాభా కలిగి కోయ కొండరెడ్ల తో కూడిన జిల్లాను దానిలో కోయ భాష ఎక్కువగా మాట్లాడే గిరిజనం ఉన్న జిల్లా ఏర్పాటు చేయడం హర్షదాయకమని అన్నారు. 2022 వరదలా సమయం లో వరద బాధితులు పరామర్శించడం కోసం చింతూరు డివిజన్ కూనవరం మండలం విచ్చేసినప్పుడు పోలవరం ప్రాజెక్టు ముంపు గురి అవుతున్న మండలాల ప్రజల బాధను చూసి.. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు సుదీర్ఘంగా దూరంగా ఉండటం పరిపాలన సౌలభ్యం దూరంగా జిల్లా కేంద్రం ఉండటం తో ముంపు గురవుతున్న మండలాలతో పాటు రంపచోడవరం నియోజకవర్గం లో 12 మండలాలతో పోలవరం జిల్లా చేస్తానని హామీ ఇవ్వడం ఆ హామీని నేడు కార్యరూపం దాల్చడం పోలవరం ముంపు మండలలా ప్రజలకు ఇచ్చిన హామీ నేరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చింతూరు డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతతో కూడిన ధన్యవాదాలు తెలుపుతున్నాం.కూటమి నాయకత్వం జిల్లా ఏర్పాటు సహకారం చేసిన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్ పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే బాలరాజు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం, పోలవరం జిల్లాకు ఏర్పాటు సహకరించిన నాయకులకు,అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. జిల్లా ఏర్పాటు చేసిన ముక్యమంత్రి ప్రకటన చేయడం పై వర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ నరసింహారావు, కో క్లస్టర్ రామారావు బిసి సెల్ అధ్యక్షులు నూకచారి,యూనిట్ ఇంచార్జి లు శీలం తమ్మయ్య, శ్రీరామ్ మూర్తి, తెలుగు యూత్ అధ్యక్షులు సురేష్ కుమార్ చౌదరి, సీనియర్ నాయకులు సయ్యద్ ఆసిఫ్, వాసా శ్రీ రామ్ రెడ్డి కట్ట శంకర్ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ నెంబర్ కారం సత్యవతి, తెల్లం నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కార్యకర్త పార్టీ కోసం శ్రమించాలి

### గ్రూప్ రాజకీయాలు చేస్తే సహించం

### పార్టీ నిర్ణయాలను అందరూ పాటించాలి

### శాప్ చైర్మన్ రవి నాయుడు



పులిచెర్ల, నవంబర్ 25,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలంలో టిడిపిలో గ్రూపు రాజకీయాలు చేస్తే సహించమని శాప్ చైర్మన్, పుంగనూరు నియోజకవర్గ టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులు రవి నాయుడు అన్నారు. పులిచెర్లలో మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నిక కోసం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ పులిచెర్ల మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటిదని అలాంటి బలమైన మండలంలో గ్రూప్లో రాజకీయాలకు అసలు చోటు ఉండకూడదని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణ విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని అన్నారు. పార్టీ నియమాలను అతిక్రమిస్తే సంబంధిత నాయకులకు సోకాజ్ నోటీసులు జారీ చేస్తామని అవసరమైతే వేటు వేయడం లాంటి చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం శ్రమించాలని వ్యక్తిగత గ్రూపుల పేరుతో విభేదాలు సృష్టించే నాయకులను పార్టీ దూరంగా పెడుతుందని అన్నారు. అనంతరం అధ్యక్ష పదవి కోసం అభిప్రాయాలు సేకరించగా పలువురు తమకే కావాలని పట్టుబడడం ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మండల కార్యవర్గం ఎంపిక వాయిదా పడింది. ఈ సమావేశంలో సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనుంజయ నాయుడు, మండల పరిశీలకులు గౌస్ అహ్మద్, అమర్నాథరెడ్డి ,టిడిపి నాయకులు కృష్ణమూర్తి నాయుడు, కుమార్ రెడ్డి ,బండ్ల రమేష్, ముల్లంగి వెంకటరమణ ,సుబ్బారెడ్డి , ఇనాయ్ తుల్లా, వెంకటరమణ నాయుడు, మహేష్ వెంకటరమణ, మనోహర్ శెట్టి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసి విస్తీర్ణకు సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ ఆమోదం!



నేటి శుభోదయ ( 25నవంబర్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధ్యక్షతన మంగళవారం ఉదయం సచివాలయంలో జరిగిన సుదీర్ఘ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర లభించింది. నాలుగు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో జీహెచ్ఎంసీ విస్తరణ, విద్యుత్ రంగ సంస్కరణలు, క్రీడా, విద్య రంగ అభివృద్ధి వంటి పలు అంశాలపై కేబినెట్ విపులంగా చర్చించింది.. నిర్ణయాలు తీసుకుంది.

### 1. మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం!

హైదరాబాద్ పట్టణీకరణ వేగం పెరుగుతున్న నేపథ్యంలో రాజధాని పరిసర ప్రాంతాలను ఒకే పట్టణ పరిపాలన కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఔటర్ రింగ్ రోడ్డు (%వా==%) వెంట ఉన్న 27 మున్సిపాలిటీలు/మున్సిపల్ కార్పొరేషన్లు జీహెచ్ఎంసీతో విలీనం కానున్నాయి. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయం జాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ జీహెచ్ఎంసీలో వీలినం అవ్వనున్నాయి. విలీనం తర్వాత.. జీహెచ్ఎంసీ పరిధి భారీగా విస్తరించనుం ది. జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. కొత్త ప్రాంతాలకు అదనపు నిధులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పౌరసేవల విస్తరణకు అవకాశాలు ఉంటాయి.

### 2. విద్యుత్ రంగంలో కీలక సంస్కరణలు!

రాష్ట్రంలోని పెరిగిపోతున్న విద్యుత్ డిమాండ్, డిస్కంల నష్టాల నేపథ్యంలో క్యాబినెట్ ప్రధాన నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం ఉన్న టీ ఎస్ ఎస్ పి డి సి ఎల్ మరియు.టీ ఎస్ఎన్ పి డీ సి ఎల్ పై పేరుకుపోయిన రూ. 59,671 కోట్ల నష్ట భారం తగ్గించేందుకు ప్రభుత్వం జనవరి 2026 కల్లా మూడో డిస్కంను ఏర్పాటు చేయనుంది. మెట్రో వాటర్ బోర్డు వంటి రంగాలకు విద్యుత్ సరఫరా బాధ్యతలను ఈ కొత్త డిస్కం తీసుకోనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

### 3. సోలార్ - థర్మల్ ప్రాజెక్టులకు గ్రీన్ లైట్

రాష్ట్రంలో 3,000 మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలు కోసం టెండర్లు ఆహ్వానించనున్నారు. అదే విధంగా రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం లభించింది. పాల్వాంచ, మక్తల్ ప్రాంతాల్లో కొత్త ప్లాంట్ల అవకాశాలు పరిశీలించనున్నారు. కొత్త పరిశ్రమలు తమకావస రమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

# జర్నలిస్టులపై దాడులు... ప్రజాస్వామ్యానికి ముప్పే

### జర్నలిస్టుల సంఘాలు ఈ రాజకీయ పార్టీల అనైయితిక దాడులను ఖండించాలి

### టి జే యూ నాయకులు గిరి ఉపాధ్యక్షుడు యం.రమేష్ గౌడ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి

సంగారెడ్డి, నవంబర్ 25 :**(నేటి శుభోదయ):** సమాజ సమస్యలను వెలుగు లోకి తేవడం జర్నలిస్ట్ కర్తవ్యం. కానీ అదే బాధ్యతను నిర్వర్తిస్తున్న సమయంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల అందోల్ నియోజకవర్గ లో అశ్రద్ధ, నాసిరకం అభివృద్ధి పనులు సక్రమంగా జరుగటం లేదని వార్త కథనలు రాసిన జర్నలిస్ట్ ప్రభాకర్‌పై జరిగిన దాడి మీడియా, ప్రజాసంఘాల్లో తీవ్ర చేర్చగా మారిన్నారు.



### జర్నలిస్ట్ పై దాడి - హేయమైన చర్యన్నారు.

జర్నలిస్ట్‌పై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయటమే నన్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా లేని వార్తలు రాసినప్పుడు నేరపూరిత దాడులు జరగడం ఆందోళనకరమన్నారు. జర్నలిస్ట్‌లు ప్రజల సమస్యలను గళమెత్తి వెలగులోకి తెస్తే రాజకీయ నాయకులు గుండాలను ఉపయోగించి భయపెట్టే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారన్నారు. ఇలాంటి వారికీ ప్రజాస్వామ్యం లో ప్రజలే గుణపాఠం చెప్పక తప్పదన్నా రు.

### "జర్నలిస్టులే రాజకీయ పార్టీల జీవం"౨ టీజేయూ నేతలు

టీజేయూ (తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్) సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎం. గిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ తీవ్రంగా స్పందించారు. రాజకీయ పార్టీ నేతల పనితనం ప్రజలకు తెలియజేసేది జర్నలిస్టులేనని మరిచిపోరాదన్నారు." "జర్నలిస్టులు లేకుంటే రాజకీయ పార్టీ నాయకుల అసలు పనితీరు సమాజానికి తెలియదని గమనించాలన్నారు. వార్తలు రాసినంత మాత్రాన దాడులు చేయడం రాజకీయ గుండాతనానికి నిదర్శనమన్నారు. జర్నలిస్టులపై దాడులు ఆపకపోతే సంఘాలు ఏకమై పోరాటం చేయాలన్నారు. ఓ దళిత జెర్నలిస్ట్ పై దాడులు చేస్తే దళిత జెర్నలిస్ట్ సంఘాలు ఎక్కడ ప్రశ్నించారు.రాజకీయ గుండాలకు గుణపాఠం చెప్పాలన్నారు.జెర్నలిస్ట్ పై దాడి చేస్తే దళిత సంఘాలు ఎక్కడ దుండగులు వెంటనే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ ప్రభాకర్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా టీజేయూ జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందన్నారు. అధికార ప్రభుత్వం ఇటువంటి దాడులు జరగకుండా చూసే బాధ్యత తీసుకోవాలన్నారు. నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని నేతలు స్పష్టం చేశారు.జర్నలిస్టుల బాధ్యత నిర్వహించటం ప్రశ్నర్థకం కాకూడని జెర్నేలిస్టులకు రక్షణ అవసరమన్నారు. సామాజిక సమస్యలు, అవినీతి, నిర్వాహక వ్యవస్థలో లోపాలను వెలుగులోకి తేవడం జర్నలిస్టుల నైతిక ధర్మమన్నారు. అయితే నిజాలను బయటపెడితేనే దాడులు చేయడం, బెదిరింపులు ఇవ్వడం వంటి పరిస్థితులు పెరగడం ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తుంధన్నారు. జర్నలిస్టులపై దాడులు "సూటి పోటీ ప్రశ్న"లా మారాయన్నారు. ఎవరికి భయం ? నిజాలకా? ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరు ఖండించా లన్నారు. మీడియా స్వేచ్ఛను ఎవరు హరించలేరని జెర్నలిస్టు ఏకమై యి తగిన పోరాటం చేయాలనీ పేర్కొన్నారు...

# కొయ్యలను కాల్చొద్దు

### వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం

### భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది

### పొలాన్ని కలియ దున్నితేనే పంటలకు మేలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ : గతంలో వరి పంటలను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. రైతులకు పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు. అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలను తగలబెడుతున్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దని రైతులకు వ్యవసాయాధికారులు సూచనలు చేస్తున్నారు.

### కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుంది

వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి సరిగా రాదు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి ప్రమాదమూ ఉంది.

### పొలాన్ని కలియ దున్నితే కలిగే లాభాలు

కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5నుంచి 10శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముంది. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. సూపర్ ఫాస్ఫేట్ చల్లితే భూమిని చౌడు బారడం నుంచి తప్పించడమే కాక భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుంది. ఇలా చేయడం వల్ల నీటి నిలువ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుంది మొక్కలకు 2శాతం నత్రజని(యూరియా) 4శాతం ఫాస్ఫరస్ అదనంగా అందిస్తుంది. నేలలో కరుగని మూలకాలనూ పంటకు అనుకూలంగా మార్చుతుంది.

### ఎనిమిది రోజులు ముందుగా దున్నాలి

చాలామంది రైతులు వరినాటు వేసే సమయంలో మొదటిసారి దున్నుడుకు, రెండోసారి దున్నుడుకు మధ్య నాలుగు నుంచి ఐదురోజుల సమయం మాత్రమే తీసుకుంటారు. దీనివల్ల వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోవు. ఇలాంటి సమయంలో పశు వులను అందులో వదిలితే అటు, ఇటు తిరగడం, పొలంలో పేడ, మూత్ర విసర్జన చేయడం ద్వారా త్వరగా కుళ్లిపోయి భూసారంతోపాటు పంట దిగుబడి 5 శాతం పెరుగుతుంది. లేదంటే అందులోనే కలియదున్ని కనీసం ఎనిమిది రోజుల సమయం తీసుకుని రెండోసారి దున్నాలి. వీలైతే మొదటిసారి రోటోవేటర్‌తో దున్నితే గడ్డి, కొయ్యకాలు చిన్న, చిన్న ముక్కలుగా విడిపోయి మరోసారి దున్నినప్పుడు ఎలాంటి సమస్య ఉండదు.దున్నే ముందు ఎకరానికి క్వింటాలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోతాయి. జీలుగ,పచ్చిరొట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

### కొయ్యలను తగలబెడితే దిగుబడి తగ్గుతుంది

వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. దీంతో పంట దిగుబడి తగ్గుతుంది. వరి కొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుంది. మండల వ్యవసాయ అధికారిణి. యం రాధ

# సూరయ్యపల్లి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

### రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

### రైతు హక్కులను పరిరక్షించాలి

### ఏడీఏ అంజనీ మిశ్రా

మంథని, నవంబర్-25, నేటిశుభోదయ: సూరయ్యపల్లి రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా గురించి పలు విషయాలు తెలియజేసారు. ప్రస్తుత వ్యవసాయ సాగు పరిస్థితులకు అనుగుణంగా భారత ప్రభుత్వం నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా ప్రతిపాదించడం జరిగింది. ఈ ప్రతిపాదిత చట్టం ద్వారా నాణ్యమైన విత్తనాలు మరియు నర్సరీ మొక్కలు యొక్క నాణ్యతను సరైన విధంగా నియంత్రించాలని ఉద్దేశంతో ముఖ్యంగా రైతులకి నాణ్యమైన విత్తనాలను పెద్ద ఎత్తున అందించాలనే కారణలతో, మరియు నాణ్యత లోపం, నకిలీ విత్తనాలను పూర్తిగా అరికట్టాలని, విత్తనాల దిగుమతిని కూడా సరళీకరించడానికి రైతు హక్కులని పూర్తిగా పరిరక్షించాలనే ఉదేశ్యంతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.ఈ ప్రత్తిపాదిత చట్టంలో మొత్తం పది అధ్యాయాలు 48 విభాగాలు ఉన్నాయి.





### నూతన విత్తన చట్టంలో కొన్ని ముఖ్య అంశాలు.

ప్రతి రకం యొక్క విత్తనం మార్కెటింగ్ రైతులకు అమ్మే ముందు తప్పనిసరిగా నమోదు చేయాలి. దీనికై జాతీయస్థాయిలో ఒక జాతీయ విత్తన నమోదు రిజిస్టర్ ను ఏర్పాటు చేసి ప్రతి ఆరు నెలల నుంచి సంవత్సరంలోపు నమోదు కాబడిన రకాల జాబితా సమాచారాన్ని రైతులకు అందుబాటులో తీసుకోని రావడం జరుగుతుంది. ఈ చట్టం అమల్లోకి వచ్చే సమయానికి అప్పటికే సాగులో ఉన్న రకాల విత్తనాలు ఒకవేళ నమోదు కాకపోతే ఒక ఆరు నెలల సమయం ఇచ్చి ఆ రకాలు యొక్క పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోవడానికి పొందు పర్చాలి. ఏదైనా విత్తన సంస్థ ఒక రకం యొక్క విత్తనాలను ఉత్పత్తి చేసి మార్కెట్లో అమ్మదలిచినప్పుడు ఆ రకం యొక్క విత్తనాల సమాచారాన్ని జాతీయ రిజిస్టర్లలో నమోదు కాబడాలి. లేనిచో ఆ విత్తనము అమ్మడానికి అర్హత ఉండదు. భారత ప్రభుత్వంచే నోటిపై కాబడిన రకాల విత్తనాలకు ఎలాంటి నమోదు ప్రక్రియ అవసరం లేదు. ఏదైనా రకం యొక్క విత్తనాలని నమోదు చేసుకోదల్చినప్పుడు ఆ రకం యొక్క విత్తనాల్ని ముందుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన స్థానాల్లో పరీక్షించబడి ఆ రకం యొక్క గుణగణాలు దిగుబడి సామర్థ్యం పై తగు సమాచారము తీసుకొని నమోదు ఉప కమిటీకి ఈ సమాచారాన్ని ఇవ్వవలసి ఉంటుంది.

### విత్తనాలు అమ్మకం మరియు ధరలపై నియంత్రణ :

ఒక రకం యొక్క విత్తనాలని అమ్మే ముందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. ఆ విత్తనాలు నిబంధనలకు అనుగుణంగా భారత విత్తన ధ్రువీకరణ గుణగణాలు కలిగి ఉండాలి. విత్తన సంచి పై పూర్తి సమాచారం మరియు విత్తనం యొక్క పుట్టుక గురించి కనిపెట్టగలిగే క్యూఆర్ కోడ్ ద్వారా పొందుపరచాలి.

### విత్తనాలు ఉత్పత్తి , పంపిణీ లో చేసే అపరాధాలకు తగు శిక్ష , జరిమానాలు

ఈ చట్టంలో ఒక విత్తన సంస్థ ద్వారా ఉత్పత్తి చేయబడ్డ విత్తనాల యొక్క సమాచారాన్ని పూర్తిగా ఉంచకపోవడం, విత్తన సంచిపై ఆ రకం యొక్క గుణ గణాల సమాచారాన్ని ఇవ్వనప్పుడు, నమోదు తేదీ అయిపోయిన కూడా అమ్మడం ద్వారా, ఆ రకం సిపార్సు చేసిన వాతావరణ పరిస్థులకు కాకుండా అమ్మినచో లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది. తప్పుడు బ్రాండ్ పెట్టి నాసిరకం విత్తనాలు,అధిక ధరలకి అమ్మడము ట్రేసబూలిటీపై సమాచారం ఇవ్వకపోవడం వంటి పరిస్థితుల్లో 10 లక్షల రూపాయల వరకు జరిమానా విధించబడుతుంది. నకిలీ విత్తనాలు, విత్తన రకాలను నమోదు చేయకుండా విత్తనాలు మార్కెట్ చేసినప్పుడు 10 నుండి 20 లక్షల రూపాయలు జరిమానా, మూడేళ్ల జైలు శిక్ష లేదా రెండు విధించబడేలా ఈ చట్టంలో నిబంధనలు పొందుపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ , ఎ ఎం సి చైర్మన్ కుదుదుల వెంకన్న , టీజీర్క్ సభ్యులు శశి భూషణ్ కాచే ,మాజీ ఏఎంసీ చైర్మన్ అజీమ్ ఖాన్, పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముసుకుల సురేందర్ రెడ్డి , సహాయ వ్యవసాయ సంచాలకులు, మంథని అంజనీ మిశ్రా , మండల వ్యవసాయ అధికారి, మంథని దాసరి నవ్య , మంథని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, విత్తన డీలర్స్, రైతులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందని మండల పరిధిలోని కాకునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని ప్రధాన్యత ఇస్తుందని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు కోడూరు రాములు, మాజీ ఉపసర్పంచ్ తైద పర్వతాలు, గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలు ఆస్మాబేగం, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు కర్రోల సంతోష,గోపని భీమయ్య ఎదిరే మల్లేష్,కర్రోల శివశంకర్, పంచాయతీ కార్యదర్శి ధనంజయ,వివోలు సిహెచ్ రమేష్,సొంటె యేల్లయ్య, సోంటె మల్లేష్,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఖాజాగూడా తండలోని సేవాలాల్ ఆలయానికి రూ. 2.50 లక్షల విరాళం ఇచ్చిన మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 25: దైవభక్తికి, సామాజిక సేవకు మారుపేరుగా నిలిచారు కొడిచర్ల మాజీ ఎంపీటీసీ విస్లావత్ కిషన్ నాయక్. ఆయన తన ఉదార స్వభావాన్ని చాటుకుంటూ ఖాజీగూడ తండాలోని శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ అభివృద్ధి కోసం భారీ విరాళాన్ని ప్రకటించారు. ఆలయ నిర్మాణ, అభివృద్ధి పనులకు చేయూతనిస్తూ, రూ. 2,50,000 ల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఒక మాజీ ప్రజాప్రతినిధిగా, కిషన్ నాయక్ తన ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను గుర్తించి, ఈ మహత్కార్యానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆలయానికి ఇంత పెద్ద మొత్తంలో విరాళం అందడం పట్ల కాజీగూడ తండా వాసులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ విరాళం ఆలయానికి మరింత శోభను, సదుపాయాలను సమకూర్చడంలో ఎంతో ఉపకరిస్తుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కిషన్ నాయక్ చేసిన ఈ దాతృత్వం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ఈ చర్య స్ఫూర్తిని ఇస్తుందని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో శంకర్ నాయక్,గోపాల్ నాయక్,రాందాస్ నాయక్,రఘునాయక్,దాసు నాయక్,కిమ్లా నాయక్,సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ ని పరిశీలించిన సబ్ కలెక్టర్



ఏన్కూర్. నవంబర్ 25 (నేటి శుభోదయం)::: ఇందిరమ్మ చీరల పంపిణీలను మంగళవారం కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని తూతకలిగానిపేట గ్రామపంచాయతీలో గల ఇందిరానగర్ కాలనీలో ఇందిరమ్మ చీరల పంపిణీ ఎలా జరుగుతుందని గ్రామ సమాఖ్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పరిశీలించిన అనంతరం ఆయన చేతుల మీదుగా చీరల పంపిణీ చేశారు. ఆయన మహిళలతో మాట్లాడుతూ..... ఇందిరమ్మ చీరలు ఎలా ఉన్నాయి అని అడగగా మహిళలు మంచిగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇస్తుందని ఆయన తెలిపారు. రుణాలు తీసుకొని మంచి వ్యాపారాలు పెట్టుకొని లాభాలు పొందాలని ఆయన కోరారు. ఇంకేమైనా అవసరాలు ఉంటే తమకి తెలియజేస్తే ప్రభుత్వం ద్వారా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కందుకూరి శ్యామ్ కుమార్,సీసీ జరపల వెంకటేశ్వర్లు, అకౌంటెంట్ పువ్వాల గోపి,గ్రామ దీపిక ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## చింతపట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో

ఇంద్రమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ.

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు.

మాజీ ఎంపీటీసీ ఎండి షాహిన్ ఇబ్రహీం.

మాజీ ఉపసర్పంచ్ లిక్కి సుధాకర్ రెడ్డి.

చింతపట్ల గ్రామ అధ్యక్షులు పెంద్యాల యాదగిరి.

కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 25: యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం, సందర్భంగా చింతపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల యొక్క అభ్యున్నతికి ప్రగతికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా గ్రూపులకు జీరో వడ్డీ రుణాలకే లోన్లు ఇవ్వడం, అలాగే ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత విద్యుత్ తో రేషన్ కార్డుల పంపిణీ, పేదలకు సన్న బియ్యం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పేద ప్రజల కోసం అనేక విధాల అయినటువంటి చట్టాలను తెస్తూ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల మన్నన పొందుతున్న తరుణం కనుక మహిళల పట్ల పేద ప్రజల, రైతులకు రుణమాఫీ వంటి అనేక పథకాలను రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మన్నెం అజయ్, నకుమల్ల జ్యోతి, దేవరకొండ ఉమా, గ్రామ మహిళా శక్తి తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుపై హర్షం

### తెదేపా మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్



(నేటి శుభోదయ) చింతూరు డివిజన్ న్యూస్: పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తూ రంపచోడవరం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం పై అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న మాట నిలబెట్టిన వ్యక్తి అని అన్న ప్రకారం జిల్లా ఏర్పాటు చేయడంతో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జమాల్ ఖాన్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భముగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మరియు కూటమి నాయకులకు జిల్లా ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టికి పదేపదే తీసుకువెళ్లి సహకరించిన ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటు నిర్ణయం విలీన మండలాల అభివృద్ధికి దోహదపడుతుందని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదని ఆయన తెలిపారు.

# మహిళల ఆర్థిక సాధికారత .. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలోపేతం

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

మొత్తం 3వేల 215 సంఘాలకు రూ. 3 కోట్ల 48 లక్షల 68,500

షాద్ నగర్ మున్సిపల్ సమావేశ మందిరంలో

రుణాల పంపిణీ కార్యక్రమం

హాజరైన ఆర్డీవో సరిత, ఆయా మండలాల ఎంపీడీవోలు తహసీల్దారులు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 25 : ప్రభుత్వం గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీలేని రుణాలను అందజేయడం ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడతాయనీ, వ్యాపార విస్తరణ, స్వయం ఉపాధి పెంపుదలకు ఇది తోడ్పడుతుందనీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఆర్డీవో




సరిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, స్థానిక తహసిల్దార్ నాగయ్య, కేశంపేట, కొత్తూరు, కొందుర్గు, నందిగామ, చౌదరి గూడ మండలాల నుండి ఎంపీడీవోలు, ఆ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ నిమిత్తం షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 3,215 సంఘాలకు గాను రూ. 3 కోట్ల 48 లక్షల 68,500 చెక్కును స్వయం సహాయక బృందాలకు అందజేశారు. తెలంగాణలో గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఎంతో పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళల ఆర్థిక సాధికారతను లక్ష్యంగా చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిందన్నారు. ఈ నిధులను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,57,098 గ్రామీణ మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశారనీ ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే షాద్ నగర్ లో కూడా పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాలపై వడ్డీల భారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వమే ఆ వడ్డీలను క్రమం తప్పకుండా చెల్లిస్తోందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, ప్రతీయేటా రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంకు లింకేజీ రుణాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక పథకాలను ప్రారంభించిందని, మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం మహిళా సంఘాల విషయంలో నిర్లక్ష్యం వహించిందని తీవ్రంగా విమర్శించారు. "గత ప్రభుత్వం మహిళా సంఘాలకు దాదాపు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందనీ అంతేకాకుండా అక్కాచెల్లెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను సైతం గత ప్రభుత్వం కాజేసిందన్నారు. కానీ మా ప్రభుత్వం మహిళల చెల్లింపులను సకాలంలో అందిస్తూ, వారికి పూర్తి భరోసా కల్పిస్తోంది" అని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో అన్నారు.

### దోచుకున్నారు.. దాచుకున్నారు

గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు అండగా నిలబడలేదని వారికి కేటాయించిన నిధులను అనేకంగా దోచుకుని దాచుకున్నారని ఎమ్మెల్యే శంకర్ ఈ సందర్భంగా విమర్శలు చేశారు. కెసిఆర్ కుటుంబ సభ్యురాలు ఆయన కూతురే స్వయంగా బిఆర్ఎస్ దోపిడీ గురించి వివరిస్తుందని ఈ విషయాలను మహిళలు గ్రహించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్వయంగా కవితని వారి అవినీతి అక్రమాల గురించి మహిళ శక్తి స్వరూపంలో చెబుతుందని ఇంతకన్నా గత ప్రభుత్వం చేసిన అవినీతి గురించి ఇంకా ఎవరు చెబితే నమ్ముతారని అన్నారు. వారి అక్రమాల గురించి తెలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన మహిళలకు వారి రుణం తీర్చుకునేందుకు నేడు ఈ రుణాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మహిళలకు హార్దికచేయుటను అందిస్తామని అన్నారు.

### షాద్ నగర్ నియోజకవర్గంలో రుణాల పంపిణీ వివరాలు

షాద్ నగర్ నియోజకవర్గంలో మొత్తం 3215 గ్రూపులకు గాను మూడు కోట్ల 58 లక్షల 68 వేల ఐదు వందల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందులో చౌదరి గూడ మండలానికి 47 లక్షల 429, అదేవిధంగా ఫరూక్ నగర్ మండలానికి 1 కోటి 31,766 రూపాయలు, కేశంపేట మండలానికి 78 లక్షల 97,571 రూపాయలు, కొందుర్గు మండలానికి 45 లక్షల 53,602 రూపాయలు, కొత్తూరు మండలానికి 34 లక్షల 91,024 రూపాయలు, నందిగామ మండలానికి 41 లక్షల 14,108 రూపాయలను వడ్డీ లేని రుణాల రూపంలో విడుదల చేసినట్లు తెలిపారు..

## డిసెంబర్ 31 లోపు పెండింగ్ ప్రీమెట్రి క్ స్కాలర్షిప్ దరఖాస్తులు సమర్పించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అర్హులైన ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకునేలా చర్యలు

ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



మంథని / పెద్దపల్లి, నవంబర్ -25, నేటిశుభోదయ: జిల్లాలో పెండింగ్ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు డిసెంబర్ 31 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పెండింగ్ ఎస్సి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో 5 నుంచి 10వ తరగతి చదివే ఎస్సి విద్యార్థులకు, ప్రైవేట్ పాఠశాలలో 9 నుంచి 10వ తరగతి చదివే ఎస్సి విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రభుత్వం అందిస్తుందని, అర్హులైన ప్రతి ఎస్సి విద్యార్థికి ఈ స్కాలర్ షిప్ చేరే విధంగా దరఖాస్తులు సమర్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 5 నుంచి ఎనిమిదవ తరగతి చదివే ఎస్సీ బాలికలకు సంవత్సరానికి 1500 రూపాయలు, బాలురకు సంవత్సరానికి 1000 రూపాయలు, 9, 10వ తరగతి చదివే బాల బాలికలకు సంవత్సరానికి 3500 రూపాయల స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల ప్రీ మెట్రిక్, దరఖాస్తుల ను పూర్తి స్థాయిలో వెంటనే డిసెంబర్ 31 లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్సి విద్యార్థుల్లో పెండింగ్ స్కాలర్ షిప్ దరఖాస్తులు సమర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న బృందాలుగా విభజిస్తూ వెంటనే దరఖాస్తులు సమర్పించేలా చూడాలని తెలిపారు. పాఠశాలల వద్ద ఎస్సి విద్యార్థుల సమర్పించిన స్కాలర్షిప్ దరఖాస్తు హార్డ్ కాపీలను విద్యార్థుల బయోమెట్రిక్ ఆథాంటికేషన్ పూర్తిచేసి ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.పాఠశాలల్లో స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోని ఎస్సి విద్యార్థులకు వెంటనే సమాచారం అందించి ఈ రోజు https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలలో చివరి విద్యార్థి వరకు స్కాలర్షిప్ దరఖాస్తు బయోమెట్రిక్ ఆథాంటికేషన్ పూర్తి చేసుకొని హార్డ్ కాపీలను ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.సకాలంలో స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోని పక్షంలో నష్టపోవాల్సి ఉంటుందని, దీని పరిగణలోకి తీసుకొని అత్యంత ప్రాధాన్యత క్రమంలో ఈ పని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, హెచ్.డబ్ల్యూ.ఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళల అభ్యున్నతికి పెద్దపీట

నందిగామ తాజా మాజీ ఎంపీపీ "మంచనపల్లి ప్రియాంక"

మహిళల ఆత్మగౌరవానికే ప్రతికగా ఇందిరమ్మ చీరలు

గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు పంటచేలకు రక్షణగా నిలిచాయి

ఉమ్మడి చేగూర్ గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో

పాల్గొన్న మాజీ ఎంపీపీ ప్రియాంక గౌడ్




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ నవంబర్ 25: మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని, నందిగామ తాజా మాజీ ఎంపీపీ మంచనపల్లి ప్రియాంక శివశంకర్ గౌడ్ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఉమ్మడి చేగూర్ వెంకమ్మగూడ బుగ్గోనిగూడ బండోనిగూడ గ్రామలల్లో అధికారుల సమక్షంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళా సమాఖ్య సభ్యురాలు అదేవిధంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. నియోజక వర్గ వ్యాప్తంగా షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ అన్న గారు ఇందిరమ్మ చీరల పంపిణీ అట్టహాసంగా ప్రారంభించరాని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత



ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితువు పలికారు. ప్రతీ మహిళకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ చీరలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి విడుదల 50 వేల చీరలు ప్రస్తుతం గ్రామీణ ప్రాంత మహిళలకు తొలి విడతలో చీరలను పంపిణీ చేస్తున్నారని, ఆమె వివరించారు.

## రెడ్డి రాజయ్య కుటుంబానికి 25 కేజీ ల రైస్ అందజేసిన కాంగ్రెస్ యువ నాయకులు



మంథని రూరల్, నవంబర్-25, నేటిశుభోదయ: రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ల సూచన మేరకు మంథని మండలం సూరయ్యపల్లె గ్రామానికి చెందిన రెడ్డి రాజయ్య తండ్రి ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 25 కేజీ ల రైస్ బ్యాగు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్ గౌడ్, హమాలీ సంఘం అధ్యక్షులు సుంకరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 25: ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్స్ లో గౌరవ భువనగిరి ఎంపి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలసి ఇబ్రహీంపట్నం నియోజక వర్గం లోని 3508 మహిళా సంఘలకు వడ్డీ లేని రుణాల క్రింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన దాదాపు 4 కోట్ల నలభై లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన ఏమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి, ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఆర్డీఓ శ్రీ అనంతరెడ్డి,మార్కెట్ చైర్మన్ లు చిలుక మధుసూదన్ రెడ్డి,గురునాథ్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ పాండు రంగారెడ్డి తో పాటు మహిళా సమాఖ్య అధికారులు ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు,నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు వేలాది మంది మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రభుత్వం ఆశించిన మార్పులు వెలుగు మహిళల భాగస్వామ్యం తోనే సాధ్యం



### ఎంపిడిఓ విమాదేవి

పెదపారుపూడి, నవంబర్ 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గ్రామాలలో ప్రభుత్వం ఆశించిన మార్పులు వెలుగు మహిళల భాగస్వామ్యంతోనే సాధ్యం అవుతాయని పెదపారుపూడి ఎంపీడీఓ జె విమాదేవి పేర్కొన్నారు. మంగళవారం పెదపారుపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో వెలుగు విఓ ఏలు, డ్వాక్రా మహిళలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కి క్లీన్ -గ్రీన్ విలేజ్ థీమ్ 5 అంశం పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత ల ఆవశ్యకత పై వెలుగు మహిళలకు అవగాహన కల్పించి వారి సహకారం తో కార్యాచరణ చేయడం తద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించడం ఈ శిక్షణ ముఖ్యోద్దేశం అని అన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటివద్ద నే చెత్త విభజన చెయ్యడం అందరూ చేసే విధంగా ఇంటింటికి అవగాహన కల్పించడం వలన షెడ్ కి చేరిన చెత్తను సులభంగా నిర్వహణ చేసి సంపద సృష్టి సాధ్యం అవుతుందని.. ఆదిశగా గ్రామాల్లోని మహిళలకు చెప్పి ఒప్పించే బాధ్యత మనందరిదీ అన్నారు. తొలుత వివిధ రకాల ఇన్సూరెన్స్ ల గురించి ఇన్సూరెన్స్ ప్రతినిధి గణేష్, సైబర్ నేరాల గురించి ఆర్. బి. ఐ. ప్రతినిధి రవి వివరించారు. జమీ దింటకుర్రు సెక్రటరీ కృష్ణవేణి, గురివిందగుంట సెక్రటరీ విజయ్ కుమార్ ట్రైనర్స్ గా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, అన్ని గ్రామాల విఓ ఏలు, స్వశక్తి మహిళలు, సీఆర్పీ లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో మహిళా అభ్యుదయం

### న్యాల్కల్,పాల్దా గ్రామలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 25(నేటి శుభోదయ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలు అన్ని రంగాల్లో అభ్యుదయం సాధిస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.మంగళవారం నిజామాబాద్ మండలం పాల్ద గ్రామంలో 24,మోపాల్ మండలం న్యాల్కల్ గ్రామంలో 39 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పంపిణీ చేశారు.గుండారం గ్రామంలో రూరల్ నియోజకవర్గానికి 550 మహిళా సంఘాలకు సంబంధించి రూ.6కోట్ల 80 లక్షల రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని,చిరు వ్యాపారలకే పరిమితం కాకుండ పెద్ద పెద్ద వ్యాపారాలు చేసుకునేందుకు చేయూత అందిస్తున్నామని,కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని భూపతిరెడ్డి అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని,ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,అడిగిన వారందరికీ రేషన్ కార్డులను సైతం మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి జై కొడుతున్నారని,దీంతో ఓర్వలేని టిఆర్ఎస్ బిజెపి నాయకులు అర్ధంపర్థం లేని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.తమ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే గడిచిందని రాబోయే మూడు సంవత్సరాల్లో మిగతా హామీలను సైతం పూర్తి చేసి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని భరోసా ఇచ్చారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి అండగా నిలవాలని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని భూపతిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,నాయకులు శ్రీధర్,జనార్దన్,సతీష్,రాజేష్ శర్మ,గంగా ప్రసాద్,భోజన్న,గంగాధర్,కిరణ్ రావు,ఒడ్డెన్న,శ్రీధర్,ఉమ్మాజీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు మరియు చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీ నిర్వహించారు




బాపట్ల ప్రతినిధి నవంబర్ 25 (నేటి శుభోదయ): ఈరోజు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు మరియు చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీ నిర్వహించారు ఈ తనిఖీల్లో భాగంగా వాహన పత్రాలు, హెల్మెట్, తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులతో డిఎస్పి రామాంజనేయులు మరియు చందోలు ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తప్పవని చెప్పారు. గత కొన్ని రోజుల నుంచి అతివేగం వల్ల హెల్మెట్ ధరించకపోవడం వల్ల యాక్సిడెంట్ ఎక్కువ అవుతున్నాయి అని చెప్పారు. చిన్నపిల్లలకి వాహనాలు ఇవ్వొద్దని చెప్పారు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని చెప్పారు. ప్రయాణికులు పలు జాగ్రత్తలు తీసుకొని రోడ్డుమీద వాహనాలు సురక్షితంగా నడపాలని చెప్పారు.

## బాపట్ల పురపాలక సంఘ ఉద్యానవనం ప్రారంభం





**బాపట్ల ప్రతినిధి నవంబర్ 25 (నేటి శుభోదయ): బాపట్ల 23వ వార్డు వివేకానంద కాలనీ లోని ఆధునికరించబడిన పురపాలక సంఘ ఉద్యానవన ప్రారంభోత్సవం చేసిన బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ.**

## అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేఖ దినోత్సవ నిర్వహణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 25(నేటి శుభోదయ): ప్రస్తుత సమాజంలో గృహహింస,వరకట్న వేధింపుల కేసులు కాస్త వరకు తగ్గుముఖం పట్టినప్పటికీ సైబర్ నేరగాళ్ల వేధింపుల బారిన మహిళలు,పురుషులు ఎక్కువగా బాధపడుతున్నారని ప్రముఖ వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు..






అనవసర యాప్ ల వాడకం,వ్యక్తిగత సమాచారాన్ని మొబైల్ లో ఉంచడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు.ఎవరికి వారు ఇబ్బందులు పడకుండా ఉండడం వారి చేతుల్లోనే ఉంటుందని మహిళా హింస వ్యతిరేక దినోత్సవ సందర్భంగా వారు పేర్కొన్నారు.స్త్రీ శక్తి ఎంతో గొప్పదని కానీ ఆ శక్తిని మనం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల న్యూ అంబేద్కర్ భవన్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్,మహిళా,శిశు,దివ్యాంగుల,వయో వృద్ధుల,ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ నిజామాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేఖ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి ప్రస్తుత సమాజంలో ఎక్కువగా గృహహింస లాంటి కేసులు చాలావరకు తగ్గుముఖం పట్టినప్పటికీ డిజిటల్ వయోలెన్స్ అలాగే సైబర్ క్రైమ్ నేరగాళ్ల వేధింపులతో ఎక్కువమంది మహిళలు యువతులు అలాగే లింగ వివక్ష లేకుండా మగవారు సైతం తీవ్ర ఇబ్బందుల బారిన పడుతున్నారని తెలిపారు.అలాగే ఎక్కువగా సోషల్ మీడియా వాడడం వల్ల తమ వ్యక్తిగత విషయాలకు సంబంధించి తమ వ్యక్తిగత ఫోటోలు సైతం బయటకు రావడం ద్వారా వారు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ లకు సైతం పాల్పడుతున్న ఘటనలు సైతం కొకొల్లలుగా ఫిర్యాదులు రావడం జరుగుతుందని తెలిపారు.ఎప్పుడైనా తమ వ్యక్తిగత సమాచారాన్ని ఫోటోలను అనవసర యాప్లను ఓపెన్ చేయడము లాంటివి చేయవద్దని సూచించారు.మన భారతదేశంలో ఎక్కువగా మహిళల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు.కానీ అలాంటి స్త్రీ శక్తిని మనం సద్వినియోగం చేసుకోవడం లేదని వారు తెలిపారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బసవ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం తాను పోలీస్ శాఖలో విధులు చేపట్టిన సమయంలో ఎక్కువగా వరకట్న వేధింపుల కేసులు,ఇతర కేసులు ఎక్కువగా వచ్చేవి అని కానీ ప్రస్తుతం అవి తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం ఎక్కువగా సోషల్ మీడియా డిజిటల్ అరాస్మెంట్ లాంటి కేసులు ఎక్కువగా చూడడం జరుగుతుందని తెలిపారు.అలాగే సోషల్ మీడియా సోషల్ వాట్సాప్ ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ ఇలాంటి ఎన్నో రకాల ఫైల్స్ ఓపెన్ చేయడము పిల్లలకు మొబైల్ ఫోన్స్ ఇవ్వడం అలాగే ఉద్యోగులు మారుతున్న కాలానుగుణంగా మహిళలు పురుషులు కలిసి ఒకే చోట పని చేయడము అలాగే ప్రేమ,కో



ఎడ్యుకేషన్ లో యువత కలిసి తిరగడము ప్రేమ ఎడ్యుకేషన్ ఫోన్స్ ఎక్కువ వాడడం వల్ల ఇలాంటి డిజిటల్ అరాస్మెంట్ కేసులు నమోదు కావడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ఖచ్చితంగా నిఘా ఉంచాలని సూచించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్ కిరణ్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ,స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య,మహిళా కమిషన్ సభ్యురాలు సూదాం లక్ష్మి లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎక్కువగా మహిళలు శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా ఎంతో దృఢంగా ఉంటారని తెలిపారు.అయితే ఎక్కువగా మహిళల్లో డిజిటల్ ఎమోషన్ సెక్సువల్ అరేంజ్మెంట్,ఆర్థిక లావాదేవీల వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అసలు ఏ రకంగా చెప్పినప్పటికీ చూస్తున్న పరిస్థితులను బట్టి ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడడం,అనవసర యాప్ల వాడకం,తమ వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్లో ఉంచడం ద్వారా ఆ వ్యక్తిగత సమాచారం ఇతరులకు చేరడం ద్వారా ఫోటోలు మార్ఫింగ్ అనేటివి చాలా జరుగుతున్నాయని తెలిపారు.ఎప్పుడైతే ఫోటో మార్ఫింగ్ లు ఇలాంటివి జరిగినప్పుడు కుటుంబ కలహాలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో బిగుసుకు పోతున్నారని వారు తెలిపారు.ప్రస్తుతం వస్తున్న ఏదైతే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వస్తున్న వీడియోలు ఫోటోసు ఏది నిజం ఏది అబద్ధం అనేది తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏది ఏమైనా ఫోన్స్ వాడకము,వాటిలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచడము ఇతర యాప్ల వాడడం తక్కువ చేసుకోవాలని సూచించారు.అలాగే 24 గంటలపాటు ఆ పని ఈ పని ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ స్నేహ సొసైటీ ప్రాజెక్టు నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది 24 గంటలు సేవలందించడం జరుగుతుందని తెలిపారు.సఖి వన్ స్టాప్



సెంటర్ 2017లో ఏర్పడినప్పటికీ గత 8 సంవత్సరాలుగా పేద ధనిక ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండ చట్ట ప్రకారంగా బాధిత మహిళలకు నిర్విరామంగా సేవాలందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి అధ్యక్షత వహించగా, శ్రీలత,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్,గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ రేఖ సఖి వన్ స్టాప్ సెంటర్,సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ పాల్గొని ప్రసంగించారు.ముందు సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటేశ్వరరావు,సిఐ శ్రీనివాసరావు సైబర్ క్రైమ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులు,స్నేహ సొసైటీ దివ్యాంగులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

## జిల్లా మహాసభ సందర్భంగా నగరంలో భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించిన పి డి ఎస్ యు

### విద్యను కాషాయీకరిస్తున్న మోడీ ప్రభుత్వం.

### పాశం యాదగిరి: కవి,రచయిత,సీనియర్ జర్నలిస్టు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 25(నేటి శుభోదయ): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు)నిజామాబాద్ జిల్లా 23వ మహాసభల సందర్భంగా జిల్లా




కేంద్రంలోని పాత కలెక్టర్ గ్రౌండ్ నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది.బహిరంగ సభ వద్ద పిడిఎస్యు బిగిపిడికిలి జెండాను జిల్లా ఉపాధ్యక్షులు అషూర్ ఆవిష్కరించారు.అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరిగిన బహిరంగ సభకు పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్ అధ్యక్షత వహించారు.ఈ సభకు ముఖ్య వక్తగా వచ్చిన ప్రజా గొంతుక సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేటీకరణ కాషాయీకరణ వైపు తీసుకెళ్తున్నదని ఆరోపించారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాల్సింది పోయి,మతోన్మాదాన్ని,మూఢనమ్మకాలను పెంచి పోషించే విధానాలు




తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.జాతీయ నూతన విద్యా విధానం పేరుతో నిరుపేద విద్యార్థులను విద్యకు దూరం చేసే




ప్రయత్నం చేస్తున్నదన్నారు.బడ్జెట్లో విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయిస్తూ,ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోవాలని చూస్తున్నదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత కేసిఆర్ ప్రభుత్వం లాగే విద్యారంగానికి అన్యాయం చేస్తున్నదన్నారు.బడ్జెట్లో ఆశించినంత నిధులు కేటాయించకుండా,ప్రభుత్వ విద్యాసంస్థలను ఇబ్బంది పెడుతుందన్నారు.ఈ దేశంలో రాష్ట్రంలో అందరికీ సమానమైన నాణ్యమైన ఉచిత,ప్రభుత్వ విద్య కోసం,అసమానతలు లేని నూతన సమాజం కోసం విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు.

**నూతన ఒరవడితో పోరాడుతాం.**

**దిఎస్.అనిల్,పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ మాట్లాడుతూ దోపిడీ,పీడనలు లేని సమ సమాజ స్థాపన కోసం శాస్త్రీయ విద్య లక్ష్యంగా గత 50 ఏళ్లుగా పి.డి.ఎస్.యు రాజీలేని పోరు చేస్తుందన్నారు.ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నిర్మాతలు కామ్రేడ్ జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ల అమరత్వాన్ని ఎత్తి పెడుతూ వారి ఆశయాల బాటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు పోరాడుతుందన్నారు.కేజీ నుంచి పీజీ వరకు ఉచిత,నాణ్యమైన,సమానమైన విద్యను అందించాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ఒక అంగడి సరుకుగా మార్చాయన్నారు.విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం



నూతన ఒరవడితో ముందుకు సాగుదామని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.ఈ సభలో సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ,జార్జి రెడ్డి మిత్రులు పద్మారావు,సీఎల్సీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆల్గోట్ రవీందర్,పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అషూర్,నగర అధ్యక్ష కార్యదర్శులు నసీర్,వినోద్ లు మాట్లాడారు.వివిధ ప్రజా సంఘాల నాయకులు నరేందర్,వెంకన్న,రాజేశ్వర్,గంగాధర్, మల్లేష్, అనిల్,సృజన్,వైష్ణవి ,కార్తీక్,మనితేజ, సాయిబాబా, నాగేష్,రెహాన్, గణేష్, జ్ఞాప్తిక,మహేందర్,దీపిక,లావణ్య,రియాన్,వికాస్,రాకేష్,కిరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు లేని బాపట్లగా చూడాలి



బాపట్ల ప్రతినిధి నవంబర్ 25 (నేటి శుభోదయ): బాపట్ల:ప్రమాదాలు జరగని బాపట్లగా ప్రతి ఒక్కరూ తీర్చిదిద్దాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు.బాపట్ల కర్లపాలెం రహదారిలో సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహకారంతో ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును మంగళవారం జంక్షన్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక సంఖ్యలో జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు మరణిస్తున్నారని,రోడ్డు ప్రమాదాల నివారించడానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొంతమేర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. బాపట్లలో నాలుగు వైపులా ప్రమాదాలు జరగకుండా తమ వంతు బాధ్యతగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ ప్రజలలో మరింత అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోలీసులు,మోటార్ వాహనాల తనిఖీ అధికారులు నిరంతరం రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కృషి చేస్తున్నారని అందులో భాగంగా ఆర్గనైజేషన్ సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహాయంతో బాపట్ల కర్లపాలెం రహదారిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామని చెప్పారు. బీమా కోటేశ్వరరావును ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ,కోశాధికారి జోగి సువర్ణరాజు,విన్నకోట శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మ రావు, పెద్దమల్లు శ్రీకాంత్,సుబ్బారావు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే కు - సిపిఎం వినతి



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ సిపిఎం బృందం జానవాణి ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. మంగళవారం పోలవరం పంచాయతీ -1 కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పోలవరం మండల కమిటీ బృందం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు జి వెంకట్రావు, తామ ముత్యాలమ్మ మండల కమిటీ సభ్యులు తామ బాలరాజు, మడివి చలపతిరావు,, సముద్రాల సాయి కృష్ణ, తామ బాలకృష్ణ, రాజు లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు సమస్యలను వివరించారు. పోలవరం మండల పరిధిలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న రేపల్లేవాడ గ్రామం నుండి వింజరం మీదుగా పోలవరం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. మండలం లోని కొమ్ముగూడెం, వింజరం, వెంకటరెడ్డిగూడెం, కోయ నాగంపాలెం గ్రామాలకు స్మశానవాటికకు స్థలాలు లేక చనిపోయిన వారి అంతక్రియలకు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. వెంకటరెడ్డిగూడెం గ్రామంలో ఏప్రిల్ నెలలో వచ్చిన తుఫాన్ కారణంగా అంగన్వాడీ సెంటర్ పై కప్పు రేకులు ఎగిరి పోయాయాని సెంటర్ ప్రస్తుతం అద్దె ఇంట్లో నిర్వహిస్తున్నారని తక్షణమే సెంటర్ పై కప్పు నిర్మాణం చేపట్టాలని కోరారు. కొమ్ముగూడెం, వింజరం రోడ్డు ప్రక్కన ఉన్న గోదావరి మంచినీటి ట్యాంక్ పెద్దది నిర్మించి మంచి నీరు సరఫరా చేయాలన్నారు. ఇటికల కోట, వింజరం, బోడిగూడెం గ్రామాలలో కరెంట్ స్తంబాలు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఇతర గ్రామాలలో డ్రైనేజీ, సీసీ రోడ్లు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ను కోరారు. వింజరం, చేగొండపల్లి గ్రామంలో రేషన్ డిపో బిల్డింగ్ శిదిలావస్థలో ఉందని రేషన్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని పక్కా భవనం నిర్మాణం చేపట్టాలన్నారు. వింజరం బస్టాండ్ నుండి వెంకటరెడ్డి గూడెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం ప్రధాన రహదారి కి గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు ఎమ్మెల్యే బాలరాజు కు సమస్యలు తెలియజేశారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.



నేటి శుభోదయ
తెలుగు దినపత్రిక
బుధవారం - 26 - నవంబర్ - 2025

## హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్టీ కమిషన్ మెంబర్ - కాకి లక్ష్మి



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని హాస్టల్లో ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. హాస్టల్లో ఉండే విద్యార్థులతో మాట్లాడి వారి ఆహారం, నీరు, వసతి, చదువు పరికరాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.



విద్యార్థుల సమస్యలను శ్రద్ధగా విని, అవసరమైన సదుపాయాల కోసం సంబంధిత అధికారులతో చర్చించనున్నట్లు తెలిపారు. పాఠశాల వాతావరణం, హాస్టల్ నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను కూడా ఆమె ప్రత్యేకంగా పరిశీలించారు. హాస్టల్ వార్డెన్లు మరియు సిబ్బందితో మాట్లాడిన కాకి లక్ష్మి, ఏవైనా సమస్యలు లేదా అవసరాలు ఉంటే తక్షణమే కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. హాస్టల్లో ఉన్న పిల్లల భద్రత, విద్య, ఆరోగ్యం ముఖ్యం కావడంతో ప్రతి సమస్యను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తాయని పేర్కొన్నారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

### ప్రిన్సిపల్ తులసీరామ్



పులిచెర్ల, నవంబర్ 25,(నేటి శుభోదయ) : విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ తులసిరామ్ అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం సదరవం (కొత్తపేట) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ తులసిరాం విద్యార్థులకు మత్తు పదార్థాల మాదక ద్రవ్యాల వాడటం వలన కలిగే అనారోగ్య సమస్యలు ,ప్రమాదాలు నేర ప్రవృత్తి తదితర వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని గ్రామాలలో వాటి దుష్పరిణామాల పై అవగాహన కల్పిస్తామని డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, మహిళా కానిస్టేబుళ్లు సౌజన్య, కుమారి ,విద్యార్థులు పాల్గొన్నారు.



## జండర్ ప్రచారంతో లింగ వివక్షత రూపుమాపాలి



పులిచెర్ల, నవంబర్ 25,(నేటి శుభోదయ) : ప్రతి మహిళ చైతన్యం మార్పు కోసం ముందడుగుతో మహిళా ఉద్యమంగా లింగ వివక్షతను రూపుమాపాలని ఏపిఎం ధనుంజయ రెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా నారాయణవనం లో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశం లో. ఏపీఎం ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ జండర్ అసమానత లు, సమస్యలు ఎదుర్కొనే విధంగా మహిళలను చైతన్య పరిచేందుకు నిర్వాహకత్వంగా వ్యూహాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలన పౌష్టికాహారం గురించి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో డైరీ ఏపిఎం సుదర్శన్ రాజు, శ్రీనిధి మేనేజర్, ఆదిల్ భాష, సీసీ నాగేంద్రరావు, అరుణ్ కుమార్, నిమ్మి, రాజేశ్వరి, ఏం ఎస్ అధ్యక్షులు రామ తులసి, అకౌంటెంట్ మల్లిక ,గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదలకు సొంతింటి కళ సాకారం

### పేదింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం



నేటిశుభోదయ తలకొండపల్లి : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో స్థానిక శాసనసభ్యుల కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారం వలన వెల్జాల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ శ్రీశైలం గన్నోజి బాలస్వామి కి భార్య గన్నోజి లక్ష్మమ్మ కు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభించడం జరిగింది. చర్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి ప్రోసిడింగ్ పదేళ్ల పరిపాలనలో గత ప్రభుత్వ పరిపాలన దొరల గడీలలో నిమగ్నమైన బడుగు బలహీన వర్గాల ప్రజలను పీడించి పిప్పి చేసారని ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు అట్టడుగు వర్గాలకు బడుగు బలహీన వర్గాల వారికి పేదింటికలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పెద్దపీట వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ అంబాజీ సీనియర్ నాయకులు అశోక్ గుప్తా మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి ఆరిఫ్ సింగల్ విండో నెంబర్ మాజీ టి కృష్ణ గౌడ్, పుల్జాల విష్ణు, రవీందర్ గౌడ్, మధు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## 26న బీఆర్ఎస్ సన్నాహక సమావేశం -జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:నవంబర్ 25(నేటి శుభోదయ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 29న నిర్వహించనున్న దీక్ష దివాస్ ను విజయవంతం చేయడానికి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య నేతలతో ఈ నెల 26వ తేదీన సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అని,తెలంగాణ వచ్చుడో..కెసిఆర్ సచ్చుడో..అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరి పోసిందని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటు సాధనలో కీలకమైన కేసీఆర్ ఆమరణ దీక్ష దివస్ ఘనంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించేందుకు ఈ సన్నాహక సమావేశం నిర్వహిసున్నట్లు ఆయన వివరించారు.ఈ సమావేశంలో మాజీమంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్,బిగాల గణేష్,షకీల్,వి.జి గౌడ్,విఠల్ రావు లతో పాటు జిల్లా ప్రముఖ నాయకులు,ఉద్యమకారులు,అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొంటారని జీవన్ రెడ్డి వెల్లడించారు.

## 48 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా..నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ (25నవంబర్): మోమిన్ పేట మండలంలోని దేవరంపల్లి, చక్రంపల్లి గ్రామాలలో జరిగిన మూడు కోట్ల రూపాయల అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల లో పాల్గొని,మోమిన్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో 48 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు.





# అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 25(నేటి శుభోదయ): మంగళవారం నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా హింసా దినోత్సవం కార్యక్రమం సఖీ సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ప్రస్తుత సమాజంలో గృహహింస,వరకట్న వేధింపుల కేసులు కాస్త వరకు తగ్గుముఖం పట్టినప్పటికీ సైబర్ నేరగాళ్ల వేధింపుల బారిన మహిళలు,పురుషులు ఎక్కువగా బలైతున్నారని ప్రముఖ వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు.అనవసర యాప్ ల వాడకం వ్యక్తిగత సమాచారాన్ని మొబైల్ లో ఉంచడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు.ఎవరికి వారు ఇబ్బందులు పడకుండా ఉండడం వారి చేతుల్లోనే ఉంటుందని మహిళా హింస వ్యతిరేక దినోత్సవ సందర్భంగా వారు పేర్కొన్నారు.స్త్రీ శక్తి ఎంతో గొప్పదని కానీ ఆ శక్తిని మనం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల న్యూ అంబేద్కర్ భవన్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్,మహిళా,శిశు,దివ్యాంగుల,వయో వృద్ధుల,ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ నిజామాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేఖ దినోత్సవన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి ప్రస్తుత సమాజంలో ఎక్కువగా గృహహింస లాంటి కేసులు చాలావరకు



తగ్గుముఖం పట్టినప్పటికీ డిజిటల్ వయోలెన్స్ అలాగే సైబర్ క్రైమ్ నేరగాళ్ల వేధింపులతో ఎక్కువమంది మహిళలు యువతులు అలాగే లింగ వివక్ష లేకుండా మగవారు సైతం తీవ్ర ఇబ్బందుల బారిన పడుతున్నారని తెలిపారు.అలాగే ఎక్కువగా సోషల్ మీడియా వాడడం వల్ల తమ వ్యక్తిగత విషయాలకు సంబంధించి తమ వ్యక్తిగత ఫోటోలు సైతం బయటకు రావడం ద్వారా వారు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ లకు సైతం పాల్పడుతున్న ఘటనలు సైతం కొక్కొల్లలుగా ఫిర్యాదులు రావడం జరుగుతుందని తెలిపారు.ఎప్పుడైనా తమ వ్యక్తిగత సమాచారాన్ని ఫోటోలను అనవసర యాప్లను ఓపెన్ చేయడము లాంటివి చేయవద్దని సూచించారు.మన భారతదేశంలో ఎక్కువగా మహిళల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు.కానీ అలాంటి స్త్రీ శక్తిని మనం సద్వినియోగం చేసుకోవడం లేదని వారు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్)బస్వా రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం తాను పోలీస్ శాఖలో విధులు చేపట్టిన సమయంలో ఎక్కువగా వరకట్న వేధింపుల కేసులు,ఇతర కేసులు ఎక్కువగా వచ్చేవి అని కానీ ప్రస్తుతం అవి తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం ఎక్కువగా సోషల్ మీడియా డిజిటల్ అరాస్మెంట్ లాంటి కేసులు ఎక్కువగా చూడడం జరుగుతుందని తెలిపారు. అలాగే సోషల్ మీడియా సోషల్ వాట్సాప్,ఫేస్బుక్,ఇంస్టాగ్రామ్ ఇలాంటి ఎన్నో రకాల ఫైల్స్ ఓపెన్ చేయడము పిల్లలకు మొబైల్ ఫోన్స్ ఇవ్వడం అలాగే ఉద్యోగులు మారుతున్న కాలానుగుణంగా మహిళలు పురుషులు కలిసి ఒకే చోట పని చేయడము అలాగే ప్రేమ,కో-ఎడ్యుకేషన్ లో యువత కలిసి తిరగడము,ప్రేమ ఎడ్యుకేషన్ ఫోన్స్ ఎక్కువ వాడడం వల్ల ఇలాంటి డిజిటల్ అరాస్మెంట్ కేసులు నమోదు కావడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ఖచ్చితంగా నిఘా ఉంచాలని సూచించారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్ కిరణ్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ,స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య,మహిళా కమిషన్ సభ్యురాలు సూదాం లక్ష్మి లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎక్కువగా మహిళలు శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా ఎంతో దృఢంగా ఉంటారని తెలిపారు.అయితే ఎక్కువగా మహిళల్లో డిజిటల్ ఎమోషన్ సెక్సువల్ అరేంజ్మెంట్,ఆర్థిక లావాదేవీల వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అసలు ఏ రకంగా చెప్పినప్పటికీ చూస్తున్న పరిస్థితులను బట్టి ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడడం,అనవసర యాప్ల వాడకం,తమ వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్లో ఉంచడం ద్వారా ఆ వ్యక్తిగత సమాచారం ఇతరులకు చేరడం ద్వారా ఫోటోలు మార్ఫింగ్ అనేటివి చాలా జరుగుతున్నాయని తెలిపారు.ఎప్పుడైతే ఫోటో మార్ఫింగ్ లు ఇలాంటివి జరిగినప్పుడు కుటుంబ కలహాలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో బిగుసుకు పోతున్నారని వారు తెలిపారు.ప్రస్తుతం వస్తున్న ఏదైతే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వస్తున్న వీడియోలు ఫోటోసు ఏది నిజం ఏది అబద్ధం అనేది తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏది ఏమైనా ఫోన్స్ వాడకము, వాటిలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచడము ఇతర యాప్ల వాడడం తక్కువ చేసుకోవాలని సూచించారు.అలాగే 24 గంటలపాటు ఆ పని ఈ పని ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ స్నేహ సొసైటీ ప్రాజెక్టు నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది 24 గంటలు సేవలందించడం జరుగుతుందని తెలిపారు.సఖి వన్ స్టాప్ సెంటర్ 2017లో ఏర్పడినప్పటికీ గత 8 సంవత్సరాలుగా పేద ధనిక ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండ చట్ట ప్రకారంగా బాధిత మహిళలకు నిర్విరామంగా సేవాలందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి అధ్యక్షత వహించగా, శ్రీలత,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్,గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ రేఖ సఖి వన్ స్టాప్ సెంటర్,సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ పాల్గొని ప్రసంగించారు.ముందు సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటేశ్వరరావు,సిఐ శ్రీనివాసరావు సైబర్ క్రైమ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులు,స్నేహ సొసైటీ దివ్యాంగులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

### ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

### మాదాయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



నేటిశుభోదయ తలకొండపల్లి: తలకొండపల్లి మండలం మాదాయిపల్లి గ్రామనికి చెందిన లబ్ధిదారులు మదిగట్ల పద్మ భర్త పేరు గోవర్ధన్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు లబ్ధిదారులు మదిగట్ల పద్మ భర్త పేరు గోవర్ధన్ 24,000వేల రూపాయల చెక్కును లబ్ధిదారురాలు కుటుంబ సభ్యులకు అందించిన మాదయిపల్లి కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ ఎం.ఎ.అజీజ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. ఇస్తారి, ఏ శ్రీనివాస్ గౌడ్, ఎం. పెద్ద యాదయ్య,చిలకం చంద్రయ్య, చిలకం ఆంజనేయులు, బి రవి కుమార్,టి భాస్కర్, టి సుల్తాన్, ఏం యాదయ్య,ఎం. ఎల్లయ్య,బి గౌరయ్, ఎం రమేష్, సి రవికుమార్, బి యాదయ్య, బయ్య చిన్న రాములు, బి.కృష్ణయ్య,బి.ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# 4 కేజీల గంజాయిస్వాధీనం

### 12 మంది నిందితులు అరెస్ట్

### మాచర్ల సీఐ వెంకటరమణను అభినందించిన గురజాల డిఎస్పి



మాచర్ల (పలనాడు జిల్లా) , ఆర్సి ఇంచార్జ్ నవంబర్ 25 : (నేటి శుభోదయ): మాచర్ల పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న 12 మంది నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి నాలుగు కేజీల గంజాయి,ఆరుహాషిష్ ఆయిల్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు గురజాల డిఎస్పి బి ఎల్ ఎం జగదీష్ తెలిపారు. మంగళవారం రాత్రిస్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గురజాల డిఎస్పి జగదీష్ మాట్లాడుతూ స్థానిక 22వ వార్డువడ్డెర బజార్ లోని పశువుల హాస్పిటల్ సమీపంలోని చల్ల పెద్ద ఆంజనేయులు గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందటంతో ఎస్సై ఎం వెంకట్రావు, ఎమ్మార్వో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇరువురు వీఆర్వోల సమక్షంలో చల్ల పెద్ద ఆంజనేయులు ఇంటిలో రూ 40 వేల విలువగల నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు గ్రామానికి చెందిన గరిగంటల వెంకటేశ్వర్లు, మిట్టమీద పల్లె గ్రామానికి చెందిన గాలేటి వెంకటేశ్వర్లు, గరిగంటల వెంకటేశ్వర్లు వరుప్ పేగోడు కలసి చెల్లా పెద్ద ఆంజనేయులు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి అమ్ముతున్న చల్లా దేవి, చల్ల శివ నాగరాజు, చల్ల మాధవి, మంజులలక్ష్మి, కొమెర రమణ, దేరంగుల శరత్ ప్రసాద్, వేముల శ్రీనివాసరావు, షేక్ అశ్రద్, గంజాయి అమ్ముతున్నట్లు తెలిపారు.నిందితులు 12 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు డి.ఎస్.పి తెలిపారు. గంజాయి విక్రయ దారులు12 మందిని అరెస్టు చేసిన మాచర్ల అర్బన్ సీఐ సిహెచ్ వెంకటరమణ నుడిఎస్పి జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో సీఐ సిహెచ్ వెంకటరమణ, ఎస్ఐ అనంతకృష్ణ, ఎం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నీల,కందకుర్తి గ్రామాల్లో రాబోయే ఎలక్షన్ ల గురించి అవగాహన సదస్సు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 25(నేటి శుభోదయ): మంగళవారం నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,ఆదేశాలమేరకు రెంజల్ మండలంలోని నీల,కందకుర్తి గ్రామాలలో సమస్యాత్మక ప్రాంతాల దృష్ట్యా రాబోయే ఎలక్షన్లు శాంతియుత వాతావరణంలో ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు భద్రత కల్పిస్తూ మంగళవారం శ్రీనివాస్ ఏసిపి బోధన్,విజయ్ కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బోధన్,రేంజల్ ఎస్సై చంద్రమోహన్,విలేజ్ పోలీస్ ఆఫీసర్ లు కలిసి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజలకు భద్రతతో పాటు ఎలక్షన్లు శాంతియుత వాతావరణంలో ఎవరికి భయపడకుండా దేనికి లొంగకుండా ప్రశాంత వాతావరణంలో జరపాలని ఏసిపి శ్రీనివాస్ ప్రజలకు చెప్పడమైనది.ఇట్టి కార్యక్రమంలో నీలా,కందకుర్తి గ్రామలలోని అన్ని పార్టీల సభ్యులు మరి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## బాపట్ల పట్టణం 23వ వార్డు వివేకానంద కాలనీలో నూతనంగా ఆధునికరించబడిన బాపట్ల పురపాలక సంఘం వివేకానంద కాలనీ మున్సిపల్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమం



బాపట్ల పట్టణం 23వ వార్డు వివేకానంద కాలనీలో నూతనంగా ఆధునికరించబడిన బాపట్ల పురపాలక సంఘం వివేకానంద కాలనీ మున్సిపల్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం.పి. శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారితో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొని పార్క్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రెయ, వార్డు ప్రెసిడెంట్ ధర్మేందర్ రెడ్డి మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీ లాడ్స్ నిధులతో బోర్ వేయించారు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 25(నేటి శుభోదయ): ఎంపీ లాడ్స్ నిధులతో మంగళవారం డొంకేశ్వర్ గ్రామంలో నాయకపోడ్ వార్డ్ లో బోర్ వేయించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బి జె పి జిల్లా ఉపాధ్యక్షులు పోతుగంటి సురేందర్,సీనియర్ నాయకులు ఎనగందుల సాగర్,బూత్ అధ్యక్షులు గైని లింగం,ఐలాపురం చిన్న సాయన్న,నాయకులు పాల్గొన్నారు.డొంకేశ్వర్ గ్రామానికి నిధులు కేటాయించి న ఎంపీ ధర్మపురి అరవింద్ కి కృతజ్ఞత ధన్యవాదలు తెలిపిన కాలనీ వాసులు.

## 31వ వార్డు శివరాం నగర్లో కుక్కల బెరడా..

### ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



వికారాబాద్ నేటి శుభోదయ ( 25 నవంబర్): వికారాబాద్: శివరాం నగర్ కాలనీలో వీధి కుక్కల బెరడా రోజు రోజుకూ తీవ్రంగా పెరుగుతోంది. కాలనీ మార్గాల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు స్కూల్కు వెళ్లే చిన్నారులను, ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పలువురు పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి కూడా బెదిరిపోతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు పలుమార్లు ఈ సమస్యను మున్సిపల్ అధికారులకు తెలియజేసినా, ఎన్ని వార్తలు రాసిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల కాలనీవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెరడా కారణంగా కాలనీలో ఉదయం, సాయంత్రం సమయాల్లో రోడ్లపై నడవడం కూడా ప్రమాదకరమైందని వారు తెలిపారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలంటూ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు భద్రత కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## తేదేపా మండలం అధ్యక్షులు గా పారేపల్లి రామారావు నియామకం



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): కొయ్యలగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సీనియర్ నాయకులు, పోలవరం మాజీ ఏఎంసి చైర్మన్ పారేపల్లి రామారావు ను మండల జనసేన అధ్యక్షులు తోట రవి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన కొయ్యలగూడెం జనసేన పార్టీ కుటుంబ సభ్యులు. ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల జనసేన ఉపాధ్యక్షులు అల్లం సత్తిరాజు,సరిపల్లి సొసైటీ అధ్యక్షులు యంద్రపాటి కృష్ణమూర్తి, వెంకట్ డాక్టర్, పారెపల్లి సందీప్ అంకెం రాంబాబు, నరాల శ్రీను, కాకిపాట్టి ఏసుబాబు, రామానుజపురం బొర్రా సతీష్ తదితరులు పాల్గొన్నారు



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620